రష్యా నుంచి పెరిగిన చమురు కొనుగోళ్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 15: రష్యా నుంచి ముడిచమురును కొంటున్నందుకు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించినా మన దేశం మాత్రం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. రష్యా చమురు కొనుగోళ్లను ఎప్పటిలాగే కొనసాగిస్తోంది. పైగా రష్యా ఆయిల్‌ను భారత్ కొనడం ఈ నెలలో కాస్త ఎక్కువైంది. ఆగస్టులో రష్యా చమురు కొనుగోళ్లు రోజుకు 20 లక్షల బ్యారెళ్లకు పెరిగాయి. ఈ నెల ప్రథమార్థంలో రోజుకు దాదాపు 52 లక్షల బ్యారెళ్ల ముడిచమురును దిగుమతి చేసుకోగా ఇందులో 38 శాతం రష్యా నుంచే వచ్చినట్టు గ్లోబల్ రియల్ టైమ్ డేటా, అనలిటిక్స్ ప్రొవైడర్ కెప్లర్ చెబుతోంది. రష్యా నుంచి చమురు దిగుమతులు జూలైలో రోజుకు 16 లక్షల బ్యారెళ్లు ఉండగా.. ఈ నెలలో 20 లక్షల బ్యారెళ్లకు పెరిగాయి. జూలైలో ఇరాక్ నుంచి కొనుగోళ్లు రోజుకు 9.07లక్షల బ్యారెళ్లు ఉండగా.. ఆగస్టులో 7.30 లక్షల బ్యారెళ్లకు తగ్గాయి. అలాగే సౌదీ అరేబియా నుంచి కొనుగోళ్లు రోజుకు 7లక్షల బ్యారెళ్ల(జూలై) నుంచి 5.26 లక్షల బ్యారెళ్లకు తగ్గాయి. రోజుకు 2.64 లక్షల బ్యారెళ్లతో అమెరికా ఐదో అతిపెద్ద సరఫరాదారుగా ఉందని కెప్లర్ పేర్కొంది.

నేనే లేకుంటే భారత్-పాక్ మధ్య అణు యుద్ధం: ట్రంప్

న్యూయార్క్/వాషింగ్టన్, ఆగస్టు 15: భారత్-పాకిస్థాన్ మధ్య వివాదాన్ని పరిష్కరించానని.. తానే లేకుంటే అణు యుద్ధమే జరిగేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. గురువారం వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 'ఆ సమయంలో భారత్-పాక్ విమానాలు గాల్లో లేచాయి. ఓ దశలో 6-7 విమానాలు కూలిపోయాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అణ్వాయుధాలు ప్రయోగించుకునేందుకు ఇరు దేశాలు సిద్ధమయ్యాయి. అయితే మేం కలుగజేసుకొని సమస్యను పరిష్కరించాం. ఇలా గత 6 నెలల్లో 6 యుద్ధాలను ఆపాను' అని అన్నారు.

నెలాఖరుకు మరో రెండు అల్పపీడనాలు

విశాఖపట్నం/అమరావతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వాతావరణం అనుకూలతతో బంగాళాఖాతంలో ఈ నెలాఖరులోగా మరో రెండు అల్పపీడనాలు ఏర్పడనున్నాయి. ఈనెల 18న ఉత్తర ఒడిసాకు ఆనుకుని వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ నెల 25 తర్వాత ఉత్తర ఒడిసా, పశ్చిమ బెంగాల్‌కు ఆనుకొని వాయవ్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నదని వారాంతపు బులెటిన్‌లో పేర్కొంది. కాగా, శనివారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడా భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. పులిచింతల ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజ్‌లకు వరద తగ్గుముఖం పట్టింది. పులిచింతల ప్రాజెక్టుకు 1,54,081 క్యూసెక్కుల నీరు వస్తోంది. 1,67,080 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కు ఎగువ నుంచి 2,28,665 క్యూసెక్కులు వస్తుండగా.. 55 గేట్లను ఏడు అడుగులు, 15 గేట్లను ఆరు అడుగుల మేర ఎత్తి 2,79,875 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. కాల్వలకు 3,523 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

బీజేపీలో చేరిన నటి కస్తూరి

చెన్నై, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ నటి కస్తూరి బీజేపీలో చేరారు. చెన్నై టి.నగర్‌లోని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి శుక్రవారం ఉదయం వెళ్లిన కస్తూరి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నయినార్ నాగేంద్రన్ సమక్షంలో బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. ఆమెను నయినార్ నాగేంద్రన్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

నాగాలాండ్ గవర్నర్ ఇలా గణేశన్ కన్నుమూత

చెన్నై, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నాగాలాండ్ గవర్నర్ ఇలా గణేశన్ శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు. అనారోగ్యం కారణంగా గత వారం రోజులుగా చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇలాగణేశన్ స్పృహలోకి రాకుండానే తుదిశ్వాస విడిచారు. తంజావూరుకు చెందిన ఇలా గణేశన్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. 1970లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. 1991లో బీజేపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యునిగా, ఆ తరువాత రాష్ట్ర విభాగ అధ్యక్షునిగా, పార్టీ జాతీయ కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. 2016 అక్టోబరులో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు వెళ్లిన ఇలా గణేశన్.. 2021 ఆగస్టు 27న మణిపూర్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత 2022 జూలై 18 నుంచి పశ్చిమబెంగాల్ గవర్నర్ వ్యవహరించారు. 2023 ఫిబ్రవరి 20 నుంచి ఇప్పటి వరకూ నాగాలాండ్ గవర్నర్‌గా విధులు నిర్వర్తించారు

దీపావళికి జీఎస్టీ బొనాంజ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టనున్నాం. ఇది దీపావళి బహుమతి. అత్యవసర సర్వీసులపై పన్నులు దిగివస్తాయి. సాధారణ ప్రజలు వినియోగించే నిత్యావసరాల ధరలు తగ్గుతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయి. మన ఆర్థిక వ్యవస్థకు మంచి ఊపు వస్తుంది.." అని మోదీ పేర్కొన్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఏయే పన్ను రేట్లు ఉంటాయన్నది నేరుగా పేర్కొనకుండా.. సాధారణ, మెరిట్ శ్లాబులు, కొన్నిరకాల వస్తువులపై ప్రత్యేక పన్నురేట్లను ప్రతిపాదించామని తెలిపింది. జీఎస్టీలో నిర్మాణాత్మక మార్పులు, పన్నురేట్ల హేతుబద్ధీకరణ, పన్నులు-రీఫండ్స్ విధానాలను సులభతరం చేయడమనే మూడు పిల్లర్లతో కూడిన సంస్కరణలు చేపట్టాలని కోరామని వెల్లడించింది.



జీఎస్టీ కౌన్సిల్‌లో తుది నిర్ణయం..

జీఎస్టీని సరళతరం చేయడంలో భాగంగా ప్రస్తుతమున్న 12శాతం, 28శాతం శ్లాబులను తొలగించి.. వాటి పరిధిలోని వస్తుసేవలను మిగతా శ్లాబుల్లో సర్దుబాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవలే జీఎస్టీ కౌన్సిల్‌కు ప్రతిపాదించింది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ వచ్చే నెలలో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.ప్రస్తుతం జీఎస్టీలో పన్ను మినహాయింపు పొందిన వస్తుసేవలు కాకుండా.. 5%, 12%, 18%, 28శాతం పన్ను రేట్లు ఉన్నాయి. ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లను మాత్రమే కొనసాగిస్తూ.. మిగతా శ్లాబుల్లోని వస్తుసేవలను ఈ పన్ను రేట్లలోనే సర్దుబాటు చేయనున్నట్టు ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. విలాసవంతమైన వస్తుసేవలతోపాటు సమాజంపై చెడు ప్రభావాలు కలిగించే (సిన్ గూడ్స్) పొగాకు ఉత్పత్తులు సహా ఏడింటిపై 40శాతం ప్రత్యేక పన్నురేటు విధించనున్నట్టు వెల్లడించాయి. జీఎస్టీ చట్టం ప్రకారం గరిష్ఠంగా 40శాతం పన్ను విధించవచ్చని వివరించాయి. జీఎస్టీ శ్లాబ్‌ల కుదింపు నేపథ్యంలో.. 12 శాతం పన్నురేటులో ఉన్న వస్తుసేవల్లో 99శాతం మేర 5శాతం పన్ను పరిధిలోకి... 28శాతం పన్నురేటులో ఉన్న వస్తుసేవల్లో 90శాతం మేర 18శాతం పన్ను పరిధిలోకి వస్తాయని అంచనా. పొగాకు ఉత్పత్తులపై ప్రస్తుతం పన్నులు, సర్‌చార్జీలు వంటివన్నీ కలిపి 88శాతం పన్ను వసూలు చేస్తున్నారని.. ఇలాంటి 'సిన్ గూడ్స్' ధరలు తగ్గకుండా ప్రత్యేక పన్నులు, చార్జీలు ఉంటాయని ఆర్థిక శాఖ వర్గాలు తెలిపాయి. అయితే ఏయే ఉత్పత్తులు, సేవలను.. ఏ శ్లాబుల్లోకి మార్చేదీ పూర్తి స్పష్టత రావాల్సి ఉందని వివరించాయి.

ప్రస్తుతం జీఎస్టీ రాబడిలో 65శాతానికిపైగా 18శాతం పన్నురేటు ఉన్న వస్తుసేవల నుంచే సమకూరుతోంది. 28శాతం శ్లాబ్ నుంచి 11శాతం ఆదాయం, 5శాతం శ్లాబ్ నుంచి ఏడు శాతం ఆదాయం, 12శాతం శ్లాబ్ నుంచి ఐదుశాతం ఆదాయం వస్తోంది.

ఇవి పెరగొచ్చు!

జీఎస్టీ పన్ను రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘానికి, జీఎస్టీ కౌన్సిల్‌కు గతంలో పలు ప్రతిపాదనలు వచ్చాయి. ఖరీదైన రెడీమేడ్ దుస్తులు, వాచీలు, బూట్లు, కూల్ డ్రింకులు, ఖరీదైన కార్లు వంటివాటిపై పన్నులు పెంచాలనే చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో జీఎస్టీ శ్లాబుల మార్పుల్లో భాగంగా వీటిని ప్రత్యేక పన్ను రేటు పరిధిలోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. ఇక వజ్రాలు, ఇతర రత్నాలపై పన్నులు కూడా తగ్గే అవకాశం లేదని చెబుతున్నారు.



పన్నులు తగ్గినా.. వినియోగానికి ఊపు!

జీఎస్టీ శ్లాబుల కుదింపుతో ప్రజలు రోజువారీ వినియోగించే వస్తుసేవల ధరలు తగ్గుతాయని.. ప్రస్తుతానికి జీఎస్టీ ఆదాయం తగ్గుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. కానీ ధరలు తగ్గడంతో ప్రజల వినియోగం పెరుగుతుందని, దానితో జీఎస్టీ ఆదాయం మళ్లీ పెరుగుతుందని అంటున్నారు.

దీపావళి తర్వాత ధరలు తగ్గేవి ఇవే?

● ప్రస్తుతం 12శాతం శ్లాబ్‌లో ఉన్న నిత్యావసరాల్లో చాలా వరకు 5శాతం శ్లాబ్‌లోకి మార్చే అవకాశం ఉంది. దానితో వాటి ధరలు తగ్గుతాయి. ఇందులో ప్యాకేజ్ చేసిన పాలు, బటర్, పనీర్, నెయ్యి, పళ్లరసాలు, బాదాం ఇతర డ్రైఫ్రూట్స్, పచ్చళ్లు, జామ్, సబ్బులు, టూత్‌పేస్టులు, హెయిర్ ఆయిల్, గొడుగులు, ప్రాసెస్ చేసిన ఆహారం, కుట్టు మిషన్లు, సాధారణ వాటర్ ఫిల్టర్లు (ఎలక్ట్రిక్ కానివి), అల్యూమినియం, స్టీలు పాత్రలు, కుక్కర్లు, ఇస్త్రీపెట్టెలు, గీజర్లు, చిన్న వాక్యూమ్ క్లీనర్లు, రూ.1000 కన్నా ఖరీదైన రెడీమేడ్ వస్త్రాలు, రూ.1000 ధరలోపు పాదరక్షలు, రబ్బర్ బ్యాండ్‌లు, హ్యాండ్ బ్యాగులు, వైద్య పరీక్షల కిట్లు, సైకిళ్లు, వ్యవసాయ యంత్రాల ధరలు తగ్గే అవకాశం ఉంది.

● ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, బిజినెస్ క్లాస్ విమాన టికెట్లు, మధ్యస్థాయి లాడ్జీలు, హోటళ్లలో గదుల అద్దె వంటివి కూడా 12శాతం పన్నురేటులో ఉన్నాయి. వీటిని 5శాతం శ్లాబ్‌లోకి తెస్తే ధరలు బాగా తగ్గుతాయి. అదే 18శాతం శ్లాబ్‌లోకి మార్చితే ధరలు పెరుగుతాయి.

● ప్రస్తుతం ఆరోగ్య, టెర్మ్, ఇతర బీమా పాలసీల ప్రీమియంపై 18శాతం పన్ను ఉంది. దీనిని తగ్గించాలని ఎప్పటినుంచో డిమాండ్ ఉంది. తాజా సంస్కరణల్లో భాగంగా 5శాతానికి తగ్గించవచ్చనే అంచనాలు ఉన్నాయి.

● సిమెంటు, రెడీమిక్స్ కాంక్రీట్, ఏసీలు, టీవీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, 32 అంగుళాలకుపైన ఉన్న ఎల్‌ఈడీ టీవీలు, ప్రింటర్లు, రేజర్లు, వాణిజ్యపరమైన ప్లాస్టిక్ ఉత్పత్తులు, కార్లు, ఖరీదైన ద్విచక్రవాహనాలు వంటివి ప్రస్తుతం 28శాతం శ్లాబ్‌లో ఉన్నాయి. వీటిని 18శాతం శ్లాబ్‌కు మార్చితే ధరలు బాగా తగ్గుతాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

జీఎస్టీ శ్లాబుల్లో మార్పులతో వ్యవసాయం, ఆరోగ్యం, బీమా, చేతి వృత్తులు, వస్త్ర పరిశ్రమ, ఎరువులు, పునరుత్పాదక ఇంధనం, వాహన రంగాలకు ప్రయోజనం ఉంటుందని పేర్కొంటున్నారు. ట్రంప్ సుంకాలు, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల్లో దేశీయంగా వినియోగాన్ని పెంచడానికి సరైన సమయంలో జీఎస్టీ సంస్కరణల నిర్ణయం తీసుకున్నారని పన్ను సేవల సంస్థ ఈవై ఇండియా ప్రతినిధి సౌరభ్ అగర్వాల్ పేర్కొన్నారు.

లోకం తీరు





అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం, నగదు

కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో కోటి నగదు..
కిలోల కొద్దీ బంగారం

» సతీశ్ శైల్ నివాసంలో ఈడీ అధికారుల తనిఖీలు

బెంగళూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఉత్తరకన్నడ జిల్లా కారవార కాంగ్రెస్ ఎమ్మెల్యే సతీశ్ శైల్ ఇంటిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు నిర్వహించిన దాడిలో కళ్లు చెదిరేలా నగదు, బంగారం బయటపడింది. గతంలో ఐరన్ ఓర్ అక్రమ తరలింపు కేసులో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు సతీశ్ శైల్‌కు ఏడేళ్ల జైలు, రూ.9 కోట్ల జరిమానా విధించింది. ఆ తర్వాత ఆ శిక్షను కర్ణాటక హైకోర్టు నిలిపివేసింది. ఈ కేసుకు సంబంధించే తాజాగా దాడులు జరిగాయి. బుధ, గురువారాల్లో నిర్వహించిన తనిఖీల్లో భారీగా నగదు, బంగారం గుర్తించినట్టు ఈడీ 'ఎక్స్' ద్వారా శుక్రవారం ప్రకటించింది. ఢిల్లీ, గోవా, ముంబై, బెంగళూరు నుంచి ఈడీ అధికారులు దాడిలో పాల్గొన్నారు. 1.68 కోట్ల రూపాయల నగదు, 6.750 కిలోల బంగారు ఆభరణాలు, బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు. 14.13 కోట్ల రూపాయలు ఉన్న బ్యాంకు ఖాతాను స్తంభింప చేశారు. ఈ కేసుకు సంబంధించి పలు కార్యాలయాలపైనా దాడులు నిర్వహించారు.

తనకు తానే అవార్డు ఇచ్చుకున్న మునీర్

లాహోర్, ఆగస్టు 15: పాక్ సైన్యాధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్, మరోసారి వార్తల్లో నిలిచారు. యుద్ధ వేళల్లో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించే వారికి ఇచ్చే రెండో అత్యున్నత సైనిక పురస్కారం హిలాల్-ఇ-జురాత్‌ను తనకు తానే ప్రకటించుకుని, పుచ్చేసుకున్నారు. ఇది భారతదేశంలోని మహా వీర్ చక్ర అవార్డుతో సమానం.

దేశ రక్షణకు సుదర్శన చక్రం

దుర్భేద్యమైన డ్రోమ్ లాంటి ఆయుధ వ్యవస్థ.. ఆపరేషన్‌తో సిందూర్‌తో పాక్‌కు ఇప్పటికీ నిద్రలేదు

» స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ

» ఎర్రకోట పైనుంచి ఇందిరాగాంధీ కంటే ఎక్కువసార్లు ప్రసంగించిన ప్రధానిగా రికార్డు సాధించిన మోదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దేశంపై శత్రువుల దాడులను తిప్పికొట్టేందుకు, తిరిగి దాడులు చేసేందుకు సుదర్శన చక్రం పేరుతో దుర్భేద్యమైన ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఏర్పాటు చేసే సుదర్శన చక్రం వంటి శక్తివంతమైన డ్రోమ్ లాంటి ఈ ఆయుధ వ్యవస్థ.. భారత ప్రజలను కాపాడుతుందని తెలిపారు. సరిహద్దుల్లో అక్రమ వలసలు, చొరబాట్ల వల్ల ఏర్పడుతున్న జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ఉన్నతస్థాయి వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని పలు కీలక ప్రకటనలు చేశారు. దేశంలో 2047కల్లా అణు ఇంధన సామర్థ్యం పెరుగుతుందని, దాదాపు పది అణు రియాక్టర్ల నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గత 50, 60 ఏళ్ల క్రితం దేశంలో సెమీ కండక్టర్ ఫ్యాక్టరీలను నెలకొల్పకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు యుద్ధప్రాతిపదికన సెమీ కండక్టర్ ఫ్యాక్టరీలను నెలకొల్పుతామన్నారు. ఈ ఏడాది చివరికల్లా దేశం మేడ్ ఇన్ ఇండియా చిప్‌ను తయారు చేస్తుందని తెలిపారు. ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించేందుకు వీలుగా పెద్ద ఎత్తున సముద్ర మథనం జరిపి సహజ వనరులను తవ్వి తీస్తామన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనను ప్రవేశపెడతామని, తద్వారా వచ్చే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. ఈ పథకం కింద ప్రైవేటు రంగంలో ఉద్యోగం సంపాదించిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.15 వేలు చెల్లిస్తామని తెలిపారు. దేశంలో మావోయిజాన్ని పూర్తిగా తుడిచిపెడతామన్న వాగ్దానాన్ని నెరవేర్చుకుంటున్న తీరును మోదీ వివరించారు. మావోయిస్టు ప్రభావిత జిల్లాల సంఖ్య 125 నుంచి కేవలం 20కి తగ్గిపోయిందని, రెడ్ కారిడార్ గ్రీన్ కారిడార్‌గా పరివర్తన చెందిందని చెప్పారు. భారత రాజ్యాంగం 75ఏళ్లుగా ఒక కాగడాలా దేశానికి మార్గదర్శనం చేస్తోందని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన ప్రధాని.. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న వీర సైనికులకు వందనం చేస్తున్నట్టు ప్రకటించారు. భారత్ దాడులతో పాకిస్థాన్ ఇప్పటికీ నిద్ర కోల్పోయిందని వ్యాఖ్యానించారు. అణుబాంబు బ్లాక్‌మెయిల్‌కు భారత్ ఏమాత్రం భయపడదని, శత్రుదేశాలు మరో దుశ్చర్యకు పాల్పడినా మన సైన్యం తిరుగులేని విధంగా గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. మేడ్ ఇన్ ఇండియా బలంతోనే మనం తయారు చేసిన ఆయుధాలతో ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేశామని ప్రధాని మోదీ అన్నారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించకపోతే శత్రువుకు బుద్ధి చెప్పగలిగే వాళ్లంకాదన్నారు. 2030నాటికి 50శాతం స్వచ్ఛ ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తామని తెలిపారు. ఇంధనం కోసం విదేశాలకు రూ.లక్షలాది కోట్లు చెల్లించామని, అదే మొత్తాన్ని పేదరికాన్ని నిర్మూలించేందుకు ఉపయోగించగలిగే వాళ్లమని పేర్కొన్నారు. ఇంధనంతోపాటు ఖనిజ రంగంలోనూ స్వయం సమృద్ధి సాధిస్తామని, 1200 ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని చెప్పారు. అంతరిక్ష రంగంలో స్వయంగా ఆత్మ నిర్భర భారత్ గగన్‌యాన్‌కు సిద్ధమవుతున్నామని, అంతరిక్షంలో 300కు పైగా స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని అన్నారు. భారతదేశం స్వయంగా జెట్ ఇంజిన్లను తయారు చేస్తుందని, త్వరలో భారతీయ యుద్ధ విమానాలు శత్రువులను దెబ్బతీసేందుకు రంగంలోకి దిగుతాయని వెల్లడించారు. ఫార్మా రంగంలో ప్రపంచంలో అగ్రశ్రేణికి చేరుకున్నామని, వ్యాక్సిన్ పరిశోధన అభివృద్ధికి మరింత కృషి జరుగుతోందని చెప్పారు. ఆపరేషన్ సిస్టమ్ నుంచి సైబర్ సెక్యూరిటీ వరకు డీప్ టెక్నాలజీ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వరకు ఐటీ రంగంలో భారత్ స్వావలంబన సాధించిందని తెలిపారు. ఎలక్ట్రానిక్ వాహనాల్లో బ్యాటరీల కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా సొంత బ్యాటరీలను తయారు చేసుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. మన ఎంఎస్ఎంఈలు నాణ్యత గల వస్తువులను తయారు చేసేందుకు సామర్థ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. అప్పుడే మనం ప్రపంచ మార్కెట్‌లోకి ప్రవేశించగలమన్నారు. స్వదేశీ ఉత్పత్తులను తయారు చేసేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని తెలిపారు. ఏ స్వార్థ శక్తీ మనల్ని చిక్కుల్లో పడవేయలేని విధంగా మన కాళ్లపై మనం నిలబడాలని అమెరికన్ టారిఫ్‌ల గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ మోదీ వ్యాఖ్యానించారు. గత దశాబ్దకాలంగా అనేక కాలం చెల్లిన చట్టాలను బుట్టదాఖలు చేశామని, ఆదాయ పన్ను చట్టంలోనే తాజాగా 280సెక్షన్లను తొలగించామని తెలిపారు. రూ.12 లక్షల వరకు ఆదాయం సంపాదించేవారు దేశంలో పన్ను కట్టనవసరం లేకుండా చేశామన్నారు. గత పదేళ్లలో తన విధానాల కారణంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. దాదాపు 103 నిమిషాలపాటు ప్రసంగించిన మోదీ.. ఇందిరాగాంధీకంటే ఎక్కువసార్లు ఎర్రకోట పైనుంచి ప్రసంగించిన ప్రధానిగా గుర్తింపు పొందారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్లుగా దేశానికి చేస్తున్న సేవలను కొనియాడారు.



ఎర్రకోట వద్ద వేడుకల్లో ఎన్‌సీసీ క్యాడెట్లతో ప్రధాని మోదీ

ఎర్రకోట వేడుకకు రాహుల్ డుమ్మా

ఎర్రకోటపై స్వాతంత్ర్య దిన వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గైర్హాజయ్యారు. ఇందుకు కారణమేంటో కాంగ్రెస్ నుంచి అధికారిక ప్రకటనేమీ విడుదల కాలేదు. అయితే లోక్‌సభలో ప్రతిపక్ష నేతనైన తనకు.. గత ఏడాది జరిగిన వేడుకల్లో ముందు వరుసలో కూడా ఐదో వరుసలో సీటు కేటాయించడంతో ఆయన అలకబూనారని.. అందుకే రాలేదని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. గత ఏడాది ఒలింపియన్లకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించడంతో రాహుల్ సహా పలువురు నేతలకు వెనుక వరుసలో సీట్లు కేటాయించాల్సి వచ్చిందని రక్షణ శాఖ అప్పట్లో వివరణ ఇచ్చింది.

భారత్‌కు శుభాకాంక్షలు తెలిపిన పుతిన్, నెతన్యాహు

మాస్కో, జెరూసలేం, ఆగస్టు 15 : భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమీన్ నెతన్యాహు భారత ప్రజలకు శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్‌కు స్వయం నిర్ణయం తీసుకొనే హక్కు ఉందని పుతిన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీలకు ఆయన తన సందేశాలను పంపారు. భారత్, రష్యాల వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతం చేసేందుకు రష్యా కట్టుబడి ఉందని పుతిన్ తన సందేశంలో వివరించారు.

పంద్రాగస్టు ప్రసంగాల్లో మోదీ రికార్డు

ఎర్రకోట నుంచి 103 నిమిషాల ఉపన్యాసం

న్యూఢిల్లీ, ఆగస్టు 15 : పంద్రాగస్టు వేడుకలు ఈసారి అనేక ప్రత్యేకతలను సంతరించుకున్నాయి. ఢిల్లీ ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు రికార్డులను బద్దలుకొట్టారు. శుక్రవారం 103 నిమిషాలపాటు దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఒక ప్రధాని ఇంత సుదీర్ఘంగా పంద్రాగస్టు ప్రసంగం చేయడం స్వాతంత్ర్య భారత చరిత్రలోనే ఇది ప్రథమం. గతేడాది 98 నిమిషాలు ఆయన ప్రసంగించారు. అదే అప్పటికి అతి దీర్ఘ ప్రసంగం. ఈసారి ఆయన రికార్డును ఆయననే ఛేదించడం విశేషం. ఆయనకు ముందు నెహ్రూ 72 నిమిషాలు, మాజీ ప్రధాని ఐకే గుజ్రాల్ 71 నిమిషాలు మాట్లాడి అతి దీర్ఘ ఉపన్యాసకులుగా ఘనత పొందారు. నెహ్రూ 1954లో, ఇందిర 1966లో కేవలం 14 నిమిషాలే పంద్రాగస్టు ప్రసంగం చేశారు. ఈ రికార్డు ఇప్పటికీ వారి పేరిటే ఉంది.

ఇందిర రికార్డు బద్దలు...


వరుసగా 12 సార్లు ఎర్రకోట నుంచి దేశ ప్రజలకు సందేశం అందించి.. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును ప్రధాని మోదీ అధిగమించారు. ఇందిరాగాంధీ 1966 జనవరిలో ప్రధాని అయి, 1977 మార్చి వరకు కొనసాగారు. అనంతరం 1980 నుంచి 1984 అక్టోబరులో హత్యకు గురయ్యేవరకు తిరిగి ఆ పదవిలో ఉన్నారు. ఈ క్రమంలో మొత్తం 16సార్లు ఆమె ఎర్రకోట నుంచి ప్రసంగించారు. ఎర్రకోట నుంచి అత్యధికంగా 17సార్లు ప్రసంగించిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. ఇప్పుడు ఆయన తర్వాతిస్థానం మోదీ దక్కించుకున్నారు. ఇక ప్రధానమంత్రులుగా పనిచేసినవారిలో రాజీవ్‌గాంధీ ఐదుసార్లు, పీవీ నరసింహారావు నాలుగు సార్లు, అటల్ బిహారీ వాజపేయీ ఆరుసార్లు, మన్మోహన్ సింగ్ పదిసార్లు ప్రసంగించారు. వీపీ సింగ్, దేవెగౌడ, గుజ్రాల్ ఒక్క పర్యాయమే ఉపన్యసించారు. కాగా, గత ఏడాది మన్మోహన్ సింగ్ పేరిట ఉన్న రికార్డును, ఈ సారి ఇందిర రికార్డును మోదీ వరుసగా ఛేదించడం విశేషం.

ఆకర్షించిన కాషాయ తలపాగా..

వస్త్రధారణలో తన బ్రాండ్‌ను చూపించే ప్రధాని మోదీ ఈసారి పంద్రాగస్టు వేడుకల్లో ధరించిన కాషాయ రంగు తలపాగా ఆకర్షణగా నిలిచింది. తెల్ల కుర్తా, చుడీదార్, బంధ్‌గల్ జాకెట్, మెడలో త్రివర్ణ కండువాతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తలపాగా ధరించి ఎర్రకోటపై దర్శనమివ్వడం ఏటా ఒక సంప్రదాయంగా మోదీ పాటిస్తూ వస్తున్నారు. గత ఏడాది రాజస్థానీ లెహెరియా తలపాగాను ఆయన ధరించారు. సామాన్యులుగా కనిపిస్తూ అసామాన్య సేవలను, నైపుణ్యాన్ని దేశాన్ని అందిస్తున్న ఐదువేల మంది ప్రత్యేక అతిథులుగా పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, లఖ్‌పతి దీదీల నుంచి పలు పంచాయతీలకు చెందిన సర్పంచులు వరకు.. ఈ వేడుకలకు హాజరయ్యారు. అలాగే.. ప్రత్యేక ఒలింపిక్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు, అంతర్జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు, ఖేలో ఇండియా పారా గేమ్స్ బంగారు పతక గ్రహీతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఔషధ మొక్కలను పెంచుతున్న రైతులను ఈసారి ప్రత్యేకంగా ఆహ్వానించారు.



ఫ్రీబస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు హాయ్ చెబుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్





శ్రావణ శుక్రవారం... మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి 'స్త్రీ'కారం చుట్టారు. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లోని సిటీ బస్‌పోర్టు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించగా, పలువురు మహిళలు మొదటిరోజు ఆనందంగా ప్రయాణం చేశారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి కృష్ణాజిల్లాలో 22 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూరనుంది.

స్త్రీకారం

జిల్లాలో మొదలైన స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం

- పీఎన్‌బీఎస్ వేదికగా ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఉమ్మడి కృష్ణాజిల్లాలో 22 లక్షల మందికి ప్రయోజనం
- మొదటి రోజే నడిచిన ఐదు ప్రత్యేక బస్సులు
- బస్సుల్లో ప్రయాణించి హర్షం వ్యక్తంచేసిన మహిళలు



ఫ్రీబస్సులో వెళ్తున్న ఆనందంలో మహిళలు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఉమ్మడి కృష్ణాజిల్లాలోని అనేక గ్రామాల నుంచి నిత్యం మహిళలు జీవనోపాధి కోసం విజయవాడ వస్తుంటారు. ఇలాంటి మహిళలకు దూరాభారాన్ని బట్టి నెలకు రవాణా ఖర్చే రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకూ ఉంటుంది. ఉచిత బస్సు ప్రయాణంతో వారందరికీ కాస్త ఆర్థిక ఉపశమనం లభించనుంది. కేవలం సిటీ ఆర్డినరీ, పల్లెవెలుగు బస్సులే కాకుండా ఆల్ట్రా పల్లెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ వంటి బస్సుల్లోనూ ఉచితంగా ప్రయాణించవచ్చు. రాష్ట్రస్థాయిలో దూరప్రాంతాలకు కూడా అవకాశం కల్పించారు. ఈ పథకాన్ని అన్ని వయస్సుల మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు కూడా ఉపయోగించుకోవచ్చు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ఓటరుకార్డు, మరేదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపిస్తే జీరో ఫేర్ టికెట్ ఇస్తారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం 763 బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకానుంది. 260 పల్లెవెలుగు బస్సులు, 53 ఆల్ట్రా పల్లెవెలుగు బస్సులు, 254 సిటీ ఆర్డినరీ బస్సులు, 111 మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు, 85 ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయొచ్చు. దీనిద్వారా ఏటా మిగతా 6లో..

మహిళలకు దక్కిన గౌరవం



ప్రభుత్వం మహిళలకు గౌరవం కల్పించింది. అభినందనలు తెలుపుతున్నాను. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసే మహిళలకు ఇది ఎంతో వెసులుబాటు. స్త్రీ శక్తి పేరు పెట్టడం బాగా నచ్చింది. - జక్కుల మల్లీశ్వరి

ఎంతో మంచి చేశారు



మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో మంచి చేశారు. ఆటోవాలాలు అభ్యంతరాలు పెడుతుంటే ఈ పథకం ఇవ్వరేమో అనుకున్నా. కానీ, ప్రభుత్వం తన మాట ప్రకారం నడుచుకుంది. చాలా సంతోషంగా ఉంది. మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల సగటున కుటుంబంపై రూ.2 వేల వరకు ఆర్థిక భారం తగ్గే అవకాశం ఉంటుంది. - ఎస్.స్రవంతి



సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా

ఘనంగా.. తిరంగా..

జాతీయ పతాకం రెపరెపలాడింది. జయహో నినాదాలు మిన్నంటాయి. దేశభక్తి ఎల్లెడలా ప్రజ్వరిల్లింది. ప్రతి ప్రాంతం త్రివర్ణమయమైంది. 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరగ్గా, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రవ్యాప్త వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. సాయుధ దళాల కవాతు, శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, అతిరథ మహారథులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

ఐజీఎంసీలో జెండా ఎగురవేసిన సీఎం చంద్రబాబు

- దళాల నుంచి గౌరవ వందనం స్వీకరణ
- ఆకట్టుకున్న వివిధ శాఖల శకటాల ప్రదర్శన
- దేశభక్తిని చాటిన సాయుధ దళాల కవాతు
- బెజవాడలో కలియతిరిగిన శకటాలు





విజయవాడలో శకటాల ర్యాలీ

విజయవాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఆయనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డీజీపీతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో సీఎం సతీమణి భువనేశ్వరి, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, కలెక్టర్ లక్ష్మీ, సీపీ రాజశేఖరబాబు తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రభుత్వ పనితీరును, అభివృద్ధిని వివరించాయి. మొత్తం 21 శాఖల శకటాలు పాల్గొనగా, పీ4, రవాణా శాఖ, రాజధాని అమరావతి శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేడుకల అనంతరం అన్ని శకటాలు నగర రహదారులపై తిరిగాయి. బందరురోడ్డు, బెంజిసర్కిల్, రామవరప్పాడు రింగ్, ఏలూరు రోడ్డు, కంట్రోల్ రూమ్ మార్గాల్లో వెళ్లిన శకటాలను నగరవాసులు ఆసక్తిగా తిలకించారు.



'అంగులూరు'కు అవార్డు

కృష్ణాజిల్లాలోని గుడ్లవల్లేరు మండలం అంగులూరు ప్రభుత్వ బాలిక పాఠశాలకు సీఎం చంద్రబాబు అవార్డు అందజేశారు. రాష్ట్రంలోని ఉత్తమ పాఠశాలలకు ఈ అవార్డు దక్కగా, కృష్ణాజిల్లా నుంచి అంగులూరు ప్రభుత్వ బాలికల పాఠశాల ఎంపికైంది.

● ధనలక్ష్మి

శ్రావణ శుక్రవారం సందర్భంగా మచిలీపట్నం నిజాంపేటలో వేంచేసి ఉన్న విజయవనవలమ్మ ఆలయంలో అమ్మవారిని రూ.25 లక్షల కరెన్సీతో ధనలక్ష్మిగా అలంకరించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. - మచిలీపట్నం టౌన్





పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద ప్రవాహం

వరద తగ్గుముఖం

జిల్లావ్యాప్తంగా తగ్గిన వర్షాలు, వరద ● ఈనెల 17, 18 తేదీల్లో భారీ వర్షసూచన

మచిలీపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా నదికి వరద తగ్గుముఖం పట్టింది. శుక్రవారం సాయంత్రానికి ప్రకాశం బ్యారేజీకి 2.98 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరింది. 3 వేల క్యూసెక్కులను కాల్వలకు విడుదల చేసి, 2.95 లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి వదులుతున్నారు. గురువారం ప్రకాశం బ్యారేజీ నుంచి 5.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని సముద్రంలోకి వదలడంతో లంక గ్రామాల్లో పంటలు మునిగిపోతాయని రైతులు భయపడ్డారు. శుక్రవారం వరద తగ్గడం, వర్షం కురవకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికే 19 మండలాల్లో 16 వేల ఎకరాలకు పైగా వరిపొలాలు నీట మునిగిపోగా, పొలాల్లోని నీరు నెమ్మదిగా వెనక్కి వస్తోంది. రెండు రోజుల్లో పొలాల్లోని నీరు తగ్గితే పైరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని రైతులు చెబుతున్నారు. కాగా, పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద శుక్రవారం మధ్యాహ్నానికి 3 లక్షల క్యూసెక్కులకు చేరుకోగా, 15 అడుగుల మేర ప్రవాహం కనిపించింది. ఈనెల 17, 18 తేదీల్లో కోస్తాతీరం వెంబడి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

మహనీయుల స్ఫూర్తితో ముందడుగు

జిల్లాలోని అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తున్నాం..

- వేగంగా గిలకలదిండి హార్బర్, బందరు పోర్టు పనులు
- స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర
- 609 మంది ఉద్యోగులు, అధికారులకు ప్రశంసాపత్రాలు



జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ గంగాధర రావు తదితరులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మహనీయుల స్ఫూర్తితో కృష్ణాజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొల్లు, ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్పీ ఆర్.గంగాధరరావుతో కలిసి పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ ఉద్యమంలో కృష్ణాజిల్లాకు చెందిన నాయకులు ప్రముఖపాత్ర పోషించారన్నారు. అయ్యదేవర కాళేశ్వరరావు, త్రిపురనేని రామస్వామిచౌదరి, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య, జెండావీరుడు తోటనర్సయ్య, కాకాని వెంకటరత్నం, ముట్నూరి కృష్ణారావు మన జిల్లావారే కావడం గర్వించదగ్గ విషయమన్నారు.

అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు

కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలకతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, ఇచ్చిన హామీలను అమలుచేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు వేశామని మంత్రి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నెలకు రూ.4 వేల చొప్పున ఇస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులకు మరమ్మతులు చేశామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

వ్యవసాయానికి చేయూత

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా ఈనెల 2న జిల్లాలో 1,33,856 మంది రైతులకు తొలివిడతగా రూ.89.66 కోట్లను సీఎం చంద్రబాబు, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విడుదల చేశారని మంత్రి తెలిపారు. భూమిలేని కౌలు రైతులకు కూడా రూ.20 వేలను అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో రూ.4,508 కోట్ల పంటరుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రూ.2,898 కోట్లు ఇచ్చామన్నారు. దీర్ఘకాలిక రుణాలుగా రూ.1,950 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లాలో 35 రైతుమిత్ర గ్రూపులకు రూ.9.80 లక్షల విలువైన ఒక్కో డ్రోన్‌ను 80 శాతం సబ్సిడీతో అందించడానికి ప్రణాళిక రూపొందించామని, ఇప్పటివరకు 15 డ్రోన్లను అందించామని పేర్కొన్నారు. సాగరమాల రెండోదశలో భాగంగా గిలకలదిండి హార్బర్ పనులను మిగతా 6లో..

అద్వైక ఆస్తులెక్కడ?

- జప్తు చేసేందుకు రంగం సిద్ధంచేస్తున్న సిట్
- వివరాల కోసం తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ
- ఆస్తుల క్రయవిక్రయాలు జరపొద్దని నోటీసులు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : లక్ష రూపాయలు ఇస్తే.. నెలకు రూ.6 వేల వడ్డీ చెల్లిస్తానని మాయమాటలు చెప్పి.. కోట్ల రూపాయల పెట్టుబడులను స్వీకరించి.. బోర్డు తిప్పేసిన అద్వైక ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆస్తులను జప్తు చేయడానికి సిట్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఆ సంస్థకు ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించే పనిలో అధికారులు పడ్డారు. దీనికి సంబంధించి హైదరాబాద్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఆస్తుల వివరాలపై సిట్ అధికారులు తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ రాశారు. ఈ వివరాలు రెండు, మూడు రోజుల్లో వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒక బృందం విజయవాడ నుంచి హైదరాబాద్ కూడా వెళ్లి ఈ లేఖను అందజేసింది. సిట్ ఏర్పాటు చేయడానికి ముందు సాగిన దర్యాప్తులో హైదరాబాద్‌లో అద్వైక కిరణ్‌కు కొన్ని ఆస్తులు ఉన్నట్టు గుర్తించారు. వాటిపై ఎలాంటి క్రయవిక్రయాలు చేయరాదని ఇప్పటికే ఆయా అధికారులకు పోలీసులు నోటీసులు అందజేశారు. దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌లో ఉంటున్న సంస్థ ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్య సోదరులను పోలీసులు విచారణ చేశారు. ఆ సంస్థతో తమకు ఎలాంటి సంబంధం లేదని వారు చెప్పినట్టు తెలిసింది.



● శ్రావణ సందడి

శ్రావణ శుక్రవారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. సెలవు రోజు కూడా కావడంతో దూర ప్రాంతాల నుంచి కూడా జనం తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు, ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు ఇబ్బంది పడకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర

6



వైభవంగా.. తిరంగా



విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో రక్షణ శాఖ కవాతు

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం
- దేశభక్తిని చాటిన సాయుధ దళాల కవాతు
- ప్రత్యేక ఆకర్షణగా శాఖల శకటాలు

విజయవాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు హాజరయ్యారయ్యారు.

ఆకట్టుకున్న శకట ప్రదర్శన

స్వాతంత్ర దినోత్సవంలో వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రభుత్వ పనితీరును, అభివృద్ధిని వివరించాయి. మొత్తం 21 శాఖల శకటాలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. పీ4 శకటం, రవాణాశాఖ రూపొందించిన శకటం ప్రత్యేకార్షణగా నిలిచాయి. ఈ ఏడాది ఉత్సవాల్లో ఈ రెండు శకటాలు కొత్తగా చేరాయి. పీ4 శకటం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, బంగారు కుటుంబాలకు ప్రభుత్వం చేపట్టిన విధానాలను ఈ శకటం వివరించింది. సీఆర్‌డీఏ తయారు చేయించిన రాజధాని అమరావతి శకటం కాలాతీత వారసత్వం నుంచి ప్రపంచస్థాయి భవిష్యత్తును చూపింది. పరిశ్రమల శాఖ శకటం స్వర్ణాంధ్ర 2047లో పెట్టుబడులను పెంచే ప్రణాళికను చూపింది. పౌరసరఫరాల శాఖ శకటం దీపం 2 పథకాన్ని తెలియజేసింది. ఆర్టీజీఎస్ శకటం రియల్‌టైమ్ ఇంటెలిజెన్స్ ద్వారా స్మార్ట్ గవర్నెన్స్ క్వాంటం వ్యాలీ, వాట్సాప్ గవర్నెన్స్‌ను వివరించింది. జల వనరుల శాఖ శకటం హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం ప్రాజెక్టుల ప్రగతిని తెలియజేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల శకటం గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధిని స్పష్టం చేసింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ శకటం వ్యర్థాల నిర్వహణ, చెత్త నుంచి రీసైక్లింగ్, పునర్వినియోగాన్ని, అటవీశాఖ శకటం హరితాంధ్ర వన్యప్రాణుల సంరక్షణ, సుస్థిర అభివృద్ధిని వివరించింది. రవాణా శాఖ శకటం కొత్తగా ప్రారంభించి స్త్రీశక్తి పథకాన్ని తెలియజేసింది. మౌలిక వసతులు, పెట్టుబడులు, మారిటైమ్ బోర్డు శకటం లాజిస్టిక్‌లో రాష్ట్రానికి ఉన్న అవకాశాలను తెలిపింద. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శకటం యోగాంధ్ర, ఆరోగ్యాంధ్ర నినాదాన్ని వినిపించింది. విద్యాశాఖ శకటం ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్‌ను, వ్యవసాయ శాఖ సహజ వ్యవసాయ నిర్వహణ, సెర్ప్ శకటం 25 వసంతాల వెలుగు ప్రస్థానాన్ని వివరించింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మహిళల రక్షణ, భద్రత, సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించింది. చేనేత, జౌళి శాఖ శకటం ఒక జిల్లా ఒక ప్రొడక్ట్‌ను చూపించింది. పట్టుపరిశ్రమ శాఖ శకటం మేరా రేషం మేరా అభియాన్, ఆకు నుంచి వస్త్రం వరకు, స్థిరమైన పట్టు వైపు అంటూ ముందుకు సాగింది. పర్యాటక శాఖ శకటం క్రాఫ్టింగ్ అనుభవం, జ్ఞాపకాలను సృష్టించడం నినాదాన్ని వినిపించింది. మెప్మా శకటం డిజిటల్ ప్రేరణతో సమష్టిగా సాధికారత పొందిన కుటుంబాలను చూపించింది. ఇంధన శాఖ శకటం పునరుత్పాదక శక్తి, హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీ భవిష్యత్ శక్తిని ప్రదర్శించింది. ఈ శకటాల్లో పట్టు పరిశ్రమ శాఖకు మొదటి బహుమతి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖకు రెండో బహుమతి లభించింది. మెప్మా శకటం తృతీయ బహుమతి లభించింది. వేడుకల అనంతరం మొత్తం అన్ని శకటాలు నగర రహదారులపై తిరిగాయి. ఎంజీ రోడ్డు, బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్, ఏలూరు రోడ్, కంట్రోల్ రూమ్ మార్గాల్లో ప్రదర్శనగా వెళ్లిన ఈ శకటాలను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

ప్రత్యేక ఆకర్షణగా వివిధ శాఖల అభివృద్ధిని వివరిస్తూ శకటాల ప్రదర్శన

సేవలకు గుర్తింపు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సీఎం చంద్రబాబు పతకాలను అందజేశారు. ప్రెసిడెంట్ పోలీస్ వెపతకాలను ఇంటెలిజెన్స్ డీజీ మహేష్‌చంద్ర లడ్డా, ఐజీ ఎం.రవిప్రకాష్, రాజమండ్రి ఎస్పీఎఫ్ డీఎస్పీ డీడీ గంగరాజు అందుకున్నారు. పోలీస్ మెడల్ ఫర్ మెమోరీయస్ సర్వీస్ పతకాలను రిటైర్డ్ కమాండెంట్ వెంకట్ ప్రేమ్ జిత్, ఏపీఎస్పీ 11వ బెటాలియన్ ఆర్ఎస్ఐ ఆవుల చెన్నయ్య, తిరుపతి ఏఆర్ రిటైర్డ్ ఏఎస్ఐ ఆర్.రమణారెడ్డి, ఒంగోలు పీటీసీ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ అద్దంకి వెంకటేశ్వర్లు, కడప సీసీఎస్ ఏఎస్ఐ బి.ప్రకాష్‌రావు, ఎస్పీఎఫ్ ఎస్ఐ కరి మస్తాన్‌రావు, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండ్ వెంకట సత్య అనంత దుర్గాప్రసాదరావు, నెల్లూరు ఇన్‌స్పెక్టర్ అక్కిశెట్టి శ్రీహరిరావు, డీఎస్పీ ఈద కోటిరెడ్డికి సీఎం చంద్రబాబు పతకాలు అందజేశారు.

అసాధారణ అసూచన కుశలత పతకాలను సీఆర్పీఎఫ్ ఐజీ వినీత్ బ్రిజ్‌లాల్, డీఎస్పీ ఉజ్జి శ్రీనివాసరావు, ఈగల్ ఆర్ఐ టి.ధనుంజయ నాయుడు, ఎస్ఐబీ ఏఆర్ఎస్ఐ దాసరి గిరిధర్ అందుకున్నారు. సీఎం శౌర్య పతకాలను ఎస్. గోవిందరావు, వై.రమేష్, టి.రాజేష్, కె.మహేష్, ఎన్.చంద్రశేఖర్, ఎం.మోహన్ కుమార్, ఎ.వెంకటేష్, ఎన్.తులసీరాజ్, షేక్.ఖాజా అందుకున్నారు.



మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి నుంచి అవార్డు అందుకుంటున్న జిల్లా అధికారులు వరుసగా.. కె.చంద్రశేఖర్ (డీఆర్వో), కమ్మిలి భారతి, శ్రీదేవి (డిప్యూటీ కలెక్టర్), సాయిబాబా (పిడి మెప్మా), కె.స్వాతి (ఆర్డీవో), బి.సంపత్ హేలా సురాన్ (ఆర్డీవో), హరిహర నారాయణ (పీడీ డ్వామా), కుముదినీ సింగ్ (సమగ్ర శిక్ష), షాహెద్‌బాబు (సాంఘిక సంక్షేమ శాఖ), డాక్టర్ శర్మిష్ట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎం.వెంకటేశ్వరప్రసాద్ (సమాచార శాఖ), బాపిరాజు (మునిసిపల్ కమిషనర్), కామరాజు(ఏడి, దివ్యాంగుల శాఖ), ఎ.విజయశ్రీ, ఎ.శ్యామ్‌మనోహర్ (సీఈవో, కెడిసిసి), హరనాథ్ (తహసీల్దార్), ఎం. వెంకటేశ్వరరావు, జె.అరుణ (పంచాయతీ అధికారి), ఝాన్సీ (జిల్లా క్రీడాధికారి), కె.వెంకటేశ్వరరావు, నంగిగడ్డ బాబు (వెలుగు ఫౌండేషన్), డాక్టర్ బి.ధన్వంతరీ ఆచార్య, కె. రామకృష్ణ (ఏఈ), డాక్టర్ లక్ష్మి (మెడికల్ కళాశాల), డాక్టర్ ఆశాలత (సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి), పి.మధుసూధనరావు (తహసీల్దార్), నాగభూషణం (తహసీల్దార్), మల్లేశ్వరరావు, రవికుమార్ (జిల్లా గ్రంథాలయ సంస్థ), డాక్టర్ కల్పన (డిడి, ఆయుష్-ఏలూరు), జి.కృష్ణ, యోగా మాస్టర్, శ్రీదేవి, (తహసీల్దార్), ఎన్.ఉష (రిజిస్ట్రార్, కృష్ణా విశ్వవిద్యాలయం), వీరబ్రహ్మాచారి (ప్రొఫెసర్), సీహెచ్ వెంకటేష్ (ఎండీవో), కె.శ్రీనివాసరావు, (సీనియర్ అసిస్టెంట్), జె.సులేమాన్, గురునాథబాబు, నూర్జహాన్, సీహెచ్.రాజా (డీఎస్పీ)

601 మందికి ప్రశంసాపత్రాలు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో వివిధశాఖలకు చెందిన అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు 601 మందికి మంత్రి కొల్లు రవీంద్ర, ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ గంగాధరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ కూన రాంజీలు ప్రశంసాపత్రాలను అందజేశారు.





మంత్రి రవీంద్ర నుంచి విశిష్ట పతకాలు అందుకుంటున్న పోలీసు అధికారులు అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, కె.ఏసుబాబు, సీహెచ్. శ్రీనివాసరావు, ఎన్.సతీష్‌కుమార్, ఎ.రఘు, వి.వెంకటేశ్వరరావు, ఎన్.వెంకటనారాయణ, జీవీవీ సత్యనారాయణ, కె.హరిప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, జయపాల్, జె.శ్రీనివాస్, వి.వెంకటేశ్వరరావు, జి.రమేష్, వై.లక్ష్మణస్వామి, కెహేమనాథ్, ఎండీ షానజీర్







ఉత్తమశకటంగా ఎంపికైన డీఆర్‌డీఏ, ద్వితీయ బహుమతి పొందిన విద్యాశాఖ, తృతీయ బహుమతి పొందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రశకటం

అభివృద్ధిని చాటిచెప్పిన శకటాలు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోలీసుపరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు చెందిన శకటం ప్రథమ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతి విద్యాశాఖ, తృతీయ బహుమతిని స్వచ్ఛాంధ్ర శకటం గెలుచుకున్నాయి. మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్పీ ఆర్.గంగాధరరావు, అసిస్టెంట్ కలెక్టర్ పర్హీన్ జాహిద్, డీఆర్వో కె.చంద్రశేఖరరావులు విజేతలకు బహుమతులు అందజేశారు.

జిల్లా ప్రగతిని చాటిన స్టాల్స్ ప్రదర్శన

పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ జిల్లా ప్రగతిని కీర్తించాయి. ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి రవీంద్ర, ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్పీ గంగాధరరావు, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి కూన రాంజీ తదితరులు తిలకించారు. ప్రథమ బహుమతిని ఉద్యానశాఖ, చేనేత జౌళిశాఖ ద్వితీయ, వ్యవసాయశాఖకు తృతీయ బహుమతులను గెలుచుకున్నాయి. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, ఉద్యానవన, సూక్ష్మ సేద్యం, వ్యవసాయ శాఖలు, ఆంధ్రప్రదేశ్ టిడ్కో, గ్రామీణ నీటి సరఫరా పారిశుధ్యం, అటవీ, వెనుకబడిన తరగతులు షెడ్యూల్డు కులాల సంక్షేమం, షెడ్యూల్డ్ తెగల సంక్షేమం, గ్రామ వార్డు సచివాలయాలు, నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమలు, చేనేత జౌళి, ఆయుష్ మంత్రిత్వశాఖ, యోగాంధ్ర 2025, వికలాంగుల సంక్షేమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలనశాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా లబ్దిదారులకు చెక్కులు, వీల్‌చైర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు వంటి ఉపకరణాలను పంపిణీ చేశారు.



సమరయోధుల వేషధారణల్లో విద్యార్థులు

జిల్లాకోర్టు ప్రాంగణంలో..

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధానన్యాయమూర్తి జీగోపి జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య ఉద్యమంకోసం ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ దేశఅభివృద్ధిలో బాగస్వాములు కావాలన్నారు. కృష్ణా యూనివర్సిటీలో వీసీ కె.రాంజీ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ క్యాడెట్‌లనుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. రిజిస్ట్రార్ ఎన్.ఉష తదితరులు పాల్గొన్నారు. కేడీసీసీబీ ప్రధాన కార్యాలయంలో కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం జాతీయజెండాను ఆవిష్కరించారు. కేడీసీసీబీ సీఈవో శ్యాంమనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం

- మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి శక్తివంతులుగా తయారుచేసే లక్ష్యంతోనే ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం రాత్రి ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి 'స్త్రీశక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి కండక్టర్‌లా మారి మహిళలకు టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 11,500 ఆర్టీసీ సర్వీసులున్నాయని, అందులో 74 శాతం సర్వీసులు మహిళల కోసం ఉచితంగా ప్రారంభించామన్నారు. సగటున 25 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారన్నారు. రోజుకు రూ.162 కోట్లు ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. సంవత్సరానికి దాదాపు రూ. 2వేల కోట్లు ఆర్టీసీకి ఖర్చవుతుందని, ఆ ఖర్చును ప్రభుత్వం తిరిగి ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ, ప్రతి రోజూ 80 వేలమంది ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్వాతి, ఆర్టీసీ ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిపో మేనేజర్ పెద్దిరాజు, కార్పొరేటర్ సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కరెడ్ల సుశీల, పీవీ ఫణికుమార్, లంకిశెట్టి నీరజ, పిప్పళ్ల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



బస్టాండ్‌లో బస్ కండక్టర్‌లా మంత్రి రవీంద్ర, స్థానిక నేతలు

స్త్రీకారం

(5వ పేజీ తరువాయి)

రూ.360 కోట్ల మేర ప్రభుత్వం ఖర్చు భరించనుంది.

ఆ ఐదు బస్సుల్లో..

ఈ పథకం కోసం ఆర్టీసీ ఐదు స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసింది. ఈ బస్సులను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ఈ బస్సులను ప్రారంభించారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న వారికి ఆయన టాటా.. కూడా చెప్పారు. మొదటి సిటీ ఆర్డినరీ బస్సును గుంటుపల్లి వరకు, రెండో పల్లెవెలుగు బస్సును జి.కొండూరు వరకు, మూడో అల్ట్రా పల్లెవెలుగు బస్సును పరిటాల వరకు, నాల్గో మెట్రో ఎక్స్‌ప్రెస్‌ను తుమ్మలపాలెం వరకు, ఐదో ఎక్స్‌ప్రెస్ సర్వీసును కంచికచర్ల వరకు నడిపారు.

మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం

- ఎమ్మెల్యేలు బొండా ఉమా, గద్దె రామ్మోహన్

బస్టేషన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ అన్నారు. పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో శుక్రవారం స్త్రీశక్తి పథక ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందడుగు

(5వ పేజీ తరువాయి)

రూ.421.17 కోట్లతో చేస్తున్నామని, 70 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. బందరుపోర్టు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ఓడలను బందరు తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సంక్షేమ రంగానికి పెద్దపీట

జిల్లాలో 2,36,400 మందికి ప్రతినెలా ఒకటో తేదీన రూ.102.48 కోట్లను సామాజిక పింఛన్లరూపంలో అందజేస్తున్నామని మంత్రి కొల్లు తెలిపారు. 29,362 డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులకు రూ.1,173 కోట్లను రుణాలుగా అందించడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. మెప్మా ద్వారా మహిళల జీవనోపాధిని పెంచేందుకు 285 మహిళా సంఘాలకు రూ.63 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చామని చెప్పారు.

జిల్లాలో 5.22 లక్షల మంది కుటుంబాలకు నెలనెలా 7,216 టన్నుల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా 1,284 పాఠశాలలకు నెలనెలా 212 టన్నుల బియ్యం అందిస్తున్నామన్నారు. పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. 'తల్లికి వందనం'లో భాగంగా ఒక్కొక్కరికీ రూ.14 వేల చొప్పున అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన 161 మందికి షైనింగ్ స్టార్స్ పేరుతో అవార్డులతో పాటు రూ.20 వేల చొప్పున ప్రోత్సాహకం అందించామని తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా 1,17,666 మంది వైద్యం కోసం రూ.246.32 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో జిల్లాలో 4,470 యోగా శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కూచిపూడి నృత్య భంగిమలో యోగా ప్రదర్శన లండన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొందడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నామని చెప్పారు.

పీ4 పథకం ద్వారా పేదలను ఆదుకుంటాం

పీ4 పథకం ద్వారా జిల్లాలో 55,377 బంగారు కుటుంబాలను ఎంచుకుని 4,026 మంది మార్గదర్శుల ద్వారా ఆదుకోవడానికి ప్రణాళిక రూపొందించామని మంత్రి కొల్లు తెలిపారు. మసులా బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించి 12 రాష్ట్రాల్లోని క్రీడాకారులతో జలక్రీడలను, బీచ్ కబడ్డీ పోటీలను మచిలీపట్నంలో నిర్వహించామని తెలిపారు. మచిలీపట్నం భెల్ కంపెనీలో తయారైన యాంటీడ్రోన్ సిస్టమ్‌లను ఆపరేషన్ సిందూర్‌లో ఉపయోగించి శత్రుదేశంపై సత్తా చాటామని మంత్రి తెలిపారు. జిల్లాలో అమలుచేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం పెడనకు చెందిన మాజీ సైనికుడి భార్య సాదరబోయిన మంగకు మచిలీపట్నం మండలం రుద్రవరంలో 300 గజాల స్థలాన్ని అందజేస్తూ మంత్రి కొల్లు రవీంద్ర పత్రాలు అందజేశారు. వివిధ శాఖల్లో అత్యుత్తమ సేవలందించిన 609 మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ, ఎస్పీ గంగాధరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ద్వారా 15 మంది లబ్ధిదారులకు ల్యాప్‌టాప్‌లు, వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు అందజేశారు. కృష్ణా వర్సిటీ వీసీ కె.రామ్‌జీ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

రైతు శ్రేయస్సే లక్ష్యంగా సొసైటీలు పనిచేయాలి

ఉంగుటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : రైతుల శ్రేయస్సుతో పాటు అన్నదాతల ప్రయోజనాలను కాపాడటంలో పీఏసీఎస్ నూతన పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు అన్నారు. కొయ్యగూరపాడు పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా జరిగింది. నూతన ఛైర్పర్సన్‌గా డాక్టర్ పాతూరు రత్నాకర్, సభ్యులుగా మేకల వెంకటేశ్వరరావు, పొనుగుమాటి సురేష్‌లు పదవీ బాధ్యతలు స్వీకరించారు.



రత్నాకర్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు

రైట్ రైట్.. కదిలింది స్త్రీ శక్తి

● మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఉయ్యూరు నుంచి పోరంకి వరకు బస్సు నడిపిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్
● గన్నవరంలో బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





ఉయ్యూరులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. గన్నవరంలో ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ఉయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు దీపం పథకం, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్న సీఎం చంద్రబాబు మొదటి నుంచి మహిళా పక్షపాతి అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. స్త్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ఉయ్యూరు ఆర్టీసీ డిపోలో తన సతీమణి హేమ, పలువురు మహిళ లతో కలిసి ప్రారంభించారు. బోడె హేమ పలువురు మహిళలు బస్సుకు హారతులిచ్చి రిబ్బన్ కట్ చేయగా బోడె ప్రసాద్ బస్సుకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల హామీ సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాటా నిలబెట్టుకుంటున్నారని కొనియాడారు. ఉయ్యూరు డిపోలో 47 బస్సులు ఉండగా అందులో 41 బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చ న్నారు. ఉయ్యూరు ఛైర్మన్ వి. సత్యనారాయణ, మాజీ ఛైర్మన్ పూర్ణ చంద్ర రావు, పార్టీ నాయకులు వెలగపూడి శంకరావు, అనుమోలు ప్రభాకరరావు, వేమురు శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, పోతిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు. స్త్రీశక్తి బస్సును ఉయ్యూరు బస్టాండ్ నుంచి పోరంకి వరకు బోడె ప్రసాద్ నడుపగా, ఆయన సతీమణి హేమ తొలి ఉచిత టికెట్ తీసుకున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలే లక్ష్యం

గన్నవరం: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన ఆయన ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గన్నవరం డిపో పరిధిలో 54 బస్సులను మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, తద్వారా ప్రతిరోజు సుమారు 12,000 మంది మహి ళలు ప్రయాణిస్తారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. రహదారులు బాగు చేసిన అనం తరం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టినట్లు యార్లగడ్డ వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శివాజీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల నృత్యం

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ, కృష్ణాష్టమి వేడుకలు

ప్రసాదంపాడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విజయవాడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ, కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వందే మాతర గీతంతో ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ పరిమి పవన్‌చంద్ జాతీయ జెండాను ఎగురు వేశారు. పాఠశాల టీచర్స్ హిందీ, తెలుగు భాషల్లో జాతీయగీతాలను ఆలపించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కృష్ణుడు, గోపికల వేషదారణతో విద్యార్థులు ఆహూతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పరిమి చంద్ దంపతులు, పాఠశాల డైరెక్టర్ కడియాల ప్రవీణ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ డేవిడ్‌రాజ్, ప్రిన్సిపాల్ ఎం.ఎస్ భవనేశ్వరన్, వైస్‌ప్రిన్సిపాల్ సంజయ్‌కుమార్ భాటియా తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో వ్రతాలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం

గన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాత గన్నవరంలోని లక్ష్మీతిరుపత్మ ఆలయంలో శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయ ప్రాంగణంలోని మానుకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పొంగళ్లను తీసుకు వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ, శ్రీ సత్యసాయి సేవాసమితి గన్నవరం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను జరిపారు. సుమారు 200 మంది వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో చేశారు.

హనుమాన్‌జంక్షన్: స్థానిక శీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీవ్రతం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు చక్రావదానుల సీతారామాచార్యులు పర్యవేక్షణలో నిర్వహించిన వ్రతంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఆచరించారు.

యూనిఫామ్ అందజేత

ఉయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కాటూరులో బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు స్థానిక నాయకులు ఆళ్ల శ్రీకాంత్ కుమార్, కొలుసు పోతురాజు ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫామ్ శుక్రవారం అందజేశారు. కృషి, పట్టుదల, కఠోర దీక్షతో చదివి ప్రయోజకులై పేరు ప్రఖ్యాతులు గడించాలని శ్రీకాంత్‌కుమార్, సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి ఆకాంక్షించారు. హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు, కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ అన్నారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళావాల విద్యార్థులకు 900 నోటుపుస్తకాలు, పీజీ కళాశాల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు శుక్రవారం పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, బాపిరాజు, వెంకటేశ్వరరావు, తులసీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.





మంత్రి కొల్లు రవీంద్ర నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్సై డి. సందీప్.. ప్రొద్దుటూరు కార్యదర్శి రామకృష్ణ

అవార్డులు అందుకున్న ఉత్తమ అధికారులు

కంకిపాడు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డు ప్రశంసాపత్రాలను కంకిపాడులోని విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు అందుకున్నారు. మచిలీపట్నంలో నిర్వహించినవేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఎస్సై డి. సందీప్, ఈవోఆర్డీ అన్నే కిరణ్మయి, ప్రొద్దుటూరు కార్యదర్శి రామకృష్ణ, కంకిపాడు శానిటరి ఇన్‌స్పెక్టర్ సీర రామారావులు ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులను ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, తోటి ఉద్యోగులు అభినందించారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నక్యాంటీన్లు

భవన నిర్మాణానికి భూమిపూజలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



అన్నక్యాంటీన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నిరుపేద కార్మికుల ఆకలి తీర్చేందుకు రామవరప్పాడు లోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పక్కనే నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్నక్యాంటీన్ భవన నిర్మాణా నికి శుక్రవారం సాయంత్రం యార్లగడ్డ టీడీపీ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ క్యాంటీన్‌ను నిరుపేద కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గూడపాటి తులసి మోహన్, కార్యదర్శి బోడపాటి రవి, జాస్తి శ్రీధర్, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్‌బాబు, చిమట రవి వర్మ, టీడీపీ నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, అరుమళ్ల కృష్ణారెడ్డి, దయ్యాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కల్యాణి, మేడేపల్లి రమ, మద్దినేని వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, కాసన్నేని రంగబాబు, పడమట రంగారావు, బుస్సే నాగ ప్రసాద్, సరిత, తీరివిధి నరేష్, అన్నే జ్యోతి, మహ్మద్ రఫీ, తంగిరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బుడమేరులో తగ్గుముఖం పట్టిన వరద



ఉంగుటూరు వద్ద బుడమేరు వంతెనపై రాకపోకలు పునరుద్ధరణ

ఉంగుటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలకు ఎగువ నుంచి వస్తున్న వరద కారణంగా గురువారం ఉంగుటూరు-లంకపల్లి మధ్య కాజ్‌వే వంతెనపై ఉధృతంగా ప్రవహించిన బుడమేరు శుక్రవారం ఉదయానికి కాస్త తగ్గుముఖం పట్టింది. దీంతో తేలప్రోలు-ఉయ్యూరు ప్రధాన రహదారిపై నిలిపివేసిన వాహనాల రాకపోకలను అధికారులు తిరిగి పునరుద్ధరించారు. ● వన్నేరువాగుకు వరద ఉధృతి కొనసాగుతుండటంతో ఇందుపల్లి, వెంకట్రామాపురం, జంధ్యాలవారి కండ్రిక, లంకపల్లి, ముక్కపాడు తదితర గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువ పరీవాహక ప్రాంతాల్లో సుమారు మూడువందల ఎకరాల్లో వరిపొలాలు ఇంకా నీటిముంపులోనే వుండి చెరువులను తలపిస్తున్నాయి.



పెదఓగిరాలలో ఇంటింటా ప్రచారంలో టీడీపీ నాయకులు

పెదఓగిరాలలో సుపరిపాలనలో తొలి అడుగు

ఉయ్యూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటనిలబెట్టుకుంటున్నారని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. పెదఓగిరాలలో శుక్రవారం పార్టీ నాయకులతో కలసి పర్యటించి సుపరిపాలనలో తొలిఅడుగుపై ఇంటింటా ప్రచారం చేసి కూటమి ప్రభుత్వం అమచేస్తున్న పథకాలు వివరించారు. బొమ్మారెడ్డి ప్రసాదరెడ్డి, పోతిరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ప్రసాద్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు, డైరీలు పంపిణీ



ఉంగుటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి అడుసుమిల్లి రాజమౌళి తన తల్లి లీలారత్నకుమారి జ్ఞాపకార్థం, నందివాడ మండలం వెంకటరామాపురానికి చెందిన దాసరి అనిల్ తన తండ్రి సత్యనారాయణ వరప్రసాద్ జ్ఞాపకార్థం ఆత్కూరులోని అన్ని పాఠశాలలకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, డైరీలు అందజేశారు. సర్పంచ్ బి.ఎస్తేరమ్మ, మాజీవైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం పాల్గొన్నారు.



పోరంకి ఉన్నత పాఠశాలలోఅనుమోలు ప్రభాకరరావు.. కానూరులో శంకరబాబు..కంకిపాడులో తుమ్మలపల్లి హరికృష్ణ.. ఉయ్యూరులో వైవీబీ రాజేంద్రప్రసాద్

మురిసిన మువ్వన్నెల జెండా

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పోరంకి విజ్ఞాన్ భారత్ పాఠశాలలో జెండా వందనం చేస్తున్న బోడె ప్రసాద్

పెనమలూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో, తాడిగడప మునిసిపాలిటీలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడిగడప ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి పాఠశాలలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు సాగి కృష్ణంరాజు సహకారంతో 1.86లక్షల విలువైన స్కాలర్‌షిప్పులను అందించారు. పోరంకి విజ్ఞాన్ భారత్ పాఠశాలలో, తాడిగడప మునిసిపాలిటీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. గంగూరు, పెనమలూరు, చోడవరం, పెదపులిపాక గ్రామాల్లో సచివాలయాల వద్ద స్థానిక సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు స్థానిక కూటమి నాయకులతో కలిసి జాతీయ జెండాలను ఎగురవేసి స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. పెనమలూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన జెండా వందనం కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీనివాసరావు, ఎంఈవో కనకమహాలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, తోటకూర ఉదయభాస్కర్ పాల్గొన్నారు. పోరంకి ఉన్నత పాఠశాలలో జరిగిన జెండా వందనం కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి దాత అనుమోలు ప్రభాకరరావులు పాల్గొన్నారు. **కానూరు :** కానూరులోని పలు ప్రాంతాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కానూరులోని వీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళా శాలలో లెఫ్టినెంట్ కమాండర్ కేఎల్ ప్రణీత్ జాతీయ జండాను ఆవిష్కరించారు. సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీలో వర్సిటీ వైస్‌చాన్సలర్ పరుచూరి వెంకటేశ్వరరావు, కానూరు సనత్‌నగర్‌లోని ప్రభుత్వ ఉర్దు పాఠశాలలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబులు జాతీయ పతకాలను ఆవిష్కరించి సెల్యూట్ చేశారు. కానూరులోని జడ్పీ స్కూల్ వద్ద జాతీయ జండాను ఎగురవేశారు. **కంకిపాడు :** స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పులి శ్రీనివాసరావు, కళ్యాణి, గోగినేని వెంకటరమణ, కొండా నాగేశ్వరరావు, చిట్టూరి నాగేశ్వరరావు, అన్నే రామారావు, ఏనుగ జయప్రకాష్, వణుకూరు విక్రం, పచ్చిపాల రాజ, అన్నవరపు శివపార్వతి, బొర్రా వెంకట్ పాల్గొన్నారు. సెంటర్‌లోని గన్నవరం రోడ్డు కూడలిలో జనసేన జెండా దిమ్మ వద్ద జాతీయ జెండాను సీహెచ్‌సీ ఛైర్మన్ బోయిన రోహిణి కుమారి ఎగురవేశారు.



గన్నవరంలో తహసీల్దార్ శివయ్య

ఉయ్యూరు: ఉయ్యూరు పట్టణ, మండల పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జూనియర్ సివిల్ జడ్జికోర్టు వద్ద జస్టిస్ కె.శ్రీహరి జాతీయ పతాకం వేగుర వేశారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు గోపీచంద్, పల్లి అశోక్ ఇతర న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు. నగర పంచాయతీ 4, 5, 15, 18 వార్డుల్లో జరిగిన వేడుకల్లో టీడీడీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ జాతీయ పతాకం ఎగురవేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో హెలా షారాన్ జాతీయ పతాకం ఎగురవేశారు. **గన్నవరం:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కేవీ శివయ్య, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య, పార రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టి.స్వర్ణలత, బీజేపీ కార్యాలయంలో చిగురు పాటి కుమారస్వామి, నీలం అశోక్, కానూరు శేషమాధవి, ముస్తాబాద పీఏసీఎస్‌లో మేడేపల్లి రమ, కడియాల గోపాలరావ జెండాను ఎగురవేశారు.



జంక్షన్‌లో ఎంపీపీ వై.నగేష్

హనుమాన్‌జంక్షన్: జంక్షన్ పాలశీతల కేంద్రంలో, కృష్ణామిల్క్ యూనియన్ వీరవల్లి కామధేను యూనిట్‌లో విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు జాతీ య జెండాను ఆవిష్కరించారు. కార్యక్ర మంలో యూనియన్ ఎండీ కొల్లి ఈశ్వర్‌బాబు, యూనిట్ ఏజీఎం సరిత, మేనేజర్ హరిబాబు, సూపర్‌వైజర్లు, డాక్ సిబ్బంది పాల్గొన్నారు. ● రంగన్నగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బాపులపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకలో ఎంపీపీ వై.నగేష్, జడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీడీవో కె. జోగేశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.లక్ష్మయ్య,ఏవో త్రినాథ రావు, ఎంఈవో రాంబాలసింగ్ పాల్గొన్నారు. **ఉంగుటూరు :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రంథాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వడ్లమూడి సరోజిని, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.చిట్టిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ కాటూరి వరప్రసాద్, ఎంపీడీవో ఇ.సత్యకుమార్. ఎంఈవో జె.సాంబశివరావు, ఈవోపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, ఏపీవో టి.వినీల, వీఆర్వోలు, ఆయా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 505

కొలువుదీరిన పీఏసీఎస్ పాలకవర్గాలు

తోట్లవల్లూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): వల్లూరుపాలెం పీఏసీఎస్ చైర్మన్‌గా ఆచంట కోటిబాబు, సభ్యులుగా జుజ్జువరపు సంసోను, జిడుగు శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు సత్కరించారు. పెనమకూరు పీఏసీఎస్ చైర్మన్‌గా మరీదు ధర్మారావు, సభ్యులుగా వల్లూరు సమూయేలు, లింగాల కోటేశ్వరరావు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. వీరిని టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ సత్కరించారు. రైతులకు మంచి సేవలందించాలని సూచించారు.



గుడివాడలో టీడీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



తోట్లవల్లూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా



గుడివాడలో జాతీయ పతకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం



గుడివాడ మండల కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ గద్దె పుష్పరాణి

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

గుడివాడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జి.బాలసుబ్రహ్మణ్యం, స్థానిక కోర్టు భవనాల సముదాయము వద్ద 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ధీరజ్ వినీల్, ప్రజావేదిక, ఏరియా ప్రభుత్వాసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, ఎన్టీఆర్ స్టేడియంల వద్ద ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, అంబేడ్కర్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, బీజేపీ కార్యాలయం వద్ద టూటౌన్ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ, కేంద్ర గిడ్డంగుల సంస్థ వద్ద ఇన్‌చార్జ్ బంటుమిల్లి రాజు, ఎన్జీవోస్ కార్యాలయం వద్ద డాక్టర్ విజయశ్రీ, విశ్వభారతి పాఠశాలలో పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, కేకేఆర్స్ గౌతమ్ పాఠశాలలో ప్రిన్సిపాల్స్ ఎం.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్‌లు, ఏఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. రాష్ట్ర పాస్టర్స్ ప్రేయర్ ఫెలోసిప్ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.శ్యాంబాబు ఆధ్వర్యంలో నెహ్రూచౌక్ సెంటర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం రివైవల్ పెంతుకోస్తు చర్చిలో దేశ క్షేమం,రాష్ట్ర క్షేమం కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిషప్ అప్పికట్ల జాషువా, జీవ శేఖర్, న్యాయవాది చిలుకోటి రాజేంద్రప్రసాద్, దైవసేవకులు పాల్గొన్నారు.

గుడివాడ మండల కార్యాలయం వద్ద..

గుడివాడ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దె పుష్పరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కిరణ్ జాతీయ జెండాను ఎగురవేశారు. మోటూరు, చౌటపల్లి, బిళ్లపాడులో పాఠశాలల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు.

గుడ్లవల్లేరు మండలంలో..

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు గ్రామపంచాయితీ కార్యలయంలో ఎంపీడీవో ఇమ్రాన్, మార్కెట్ యార్డ్‌లో పొట్లూరి రవికుమార్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తూర్పువైపు రామాలయం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి, లయన్స్ సేవాభవన్‌లో జడ్‌సీ ఎస్.శశికళ, ముస్లిం మైనారిటీ మండల కమిటీఅ ఆధ్వరంలో నాగూర్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్‌లో మండలంలోని పలువురు పంచాయితీ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలను ఎంపీడీవో ఇమ్రాన్, ఎంపీపీ కొడాలి సురేష్ అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేరుగు పెరుమాళ్లరావు నేతృత్వంలో గ్రామంలోని గాంధీ, సుబాష్‌చంద్రబోస్, బీ ఆర్ అంబేడ్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు.

నందివాడ మండలంలో..

నందివాడ: నందివాడ, జనార్దనపురం, తుమ్మలపల్లి, కుదరవల్లి, ఇలపర్రు, లక్ష్మీనరసింహాపురం, పుట్టగుంట, చినలింగాల, పెదలింగాల, తమిరిశ, అనమనపూడి, రుద్రపాక గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోలుకొండలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధినేత కోనేరు సాయిబాబు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఏడాదికి ఒకరికి చొప్పున నిరుపేద విద్యార్థినికి రూ.లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తున్నట్లు హెచ్ఎం వి.మణి తెలిపారు. మొదటి రెండు సంవ త్సరాలు డిపాజిట్ చేసిన విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కును అందజేశారు. సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి, డీసీ మండల అధ్యక్షుడు ఏసుబాబు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ అరెకపూడి రామశాస్త్రి, మాజీ ఎంపీటీసీ ఉప్పల వెంకటేశ్వరరావు, ఎంఈవో-2 డేవిడ్ రత్నరాజు పాల్గొన్నారు.



భట్లపెనుమర్రులో పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ మస్తాన్

పామర్రు నియోజకవర్గంలో..

పామర్రు: ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నేతలు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరిపల్లి గణేష్, అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.రవికాంత్, ఎండీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.జ్యోతి, ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి వి.శివనాగరాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శుభాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కనుమూరు, అడ్డాడ, జమీదగ్గుమిల్లి, పసుమర్రు, నిమ్మకూరు గ్రామాల్లోని ప్రభుత్వ హైస్కూళ్లలో హెచ్ఎంలు జెండాలు ఆవిష్కరించారు. పామర్రు చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు బొగ్గరపు జాలయ్య, వాసవీ వనితా క్లబ్ అధ్యక్షుడు ఘంటసాల సాయిరామ్ జెండాలు ఎగురవేశారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కార్యాలయం వద్ద వైసీపీ నేతలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

తోట్లవల్లూరు మండలంలో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు దళితవాడ వద్ద తటుకూరి రమణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, నెక్కలపూడి మురళి తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ హైస్కూల్లోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, ఎంపీడీవో రవికాంత్, ఎంపీటీసీ సభ్యులు, సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎం.కుసుమకుమారి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెనుముత్స రాధిక జెండాలను ఆవిష్కరించారు. పెనమకూరులో పీసీసీ ఉపాధ్యక్షుడు మొవ్వా మోహన్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



గుడ్లవల్లేరు మార్కెట్ యార్డులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పొట్లూరి రవికుమార్, పెదపారుపూడిలో తహసీల్దార్ శ్రీను నాయక్

మొవ్వ మండలంలో..

కూచిపూడి: జాతీయ పతాక రూపశిల్పి పింగళి స్వగ్రామమైన భట్లపెనుమర్రులో తహసీల్దార్ మస్తాన్, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ మట్టా ఇందిర పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులర్పించారు. చినముత్తేవి సచివాలయం వద్ద, పీఏసీఎస్ కార్యాలయం వద్ద సర్పంచ్ కొమ్ము సౌధామణి, ఎంపీటీసీ సభ్యురాలు గారపాటి భాగ్యలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొసరాజు ప్రకాష్ మాధుర్ వేడుకల్లో పాల్గొన్నారు. కూచిపూడి సిద్ధేంద్ర కళాపీఠం వద్ద కళాపీఠం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవిబాలకృష్ణ జెండా ఆవిష్కరించారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ మస్తాన్, వీఆర్ఏలు, వీఆర్వోలు పాల్గొన్నారు. కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ జెండా ఆవిష్కరించారు.

పెదపారుపూడి మండలంలో..

పెదపారుపూడి: ఎంపీడీవో కార్యాలయం వద్ద వేడుకల్లో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీడీవో జె.విమాదేవి, ఎంఈవో బి.శ్రీనివాస్, అరుంధతి బంధు సంక్షేమ సేవ మండలి రాష్ట్ర అధ్యక్షుడు పెదపూడి కాంతారావు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీనునాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు. వెంట్రప్రగడ పీఏసీఎస్ వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్‌చౌదరి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి పాల్గొన్నారు. వెంట్రప్రగడలో పీఏసీఎస్ చైర్మన్ కూచిపూడి సుబ్బయ్య చౌదరి వేడుకల్లో పాల్గొన్నారు. విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని చక్రపాణి, పొనుగోటి సత్యనారాయణ పాల్గొన్నారు.



కూచిపూడి సిద్ధేంద్ర కళాపీఠం వద్ద..

దేశంపై ప్రేమతో..

గుడివాడ: దేశంపై ప్రేమతో వాంబే కాలనీకి చెందిన చిరువ్యాపారి ఉంగరాల వెంకట శేషగిరి రావు తన టీవీఎస్ మోపెడ్‌పై వినూత్నంగా స్వాతంత్ర్య వేడుకలను జరుపుకొన్నారు. మోపెడ్ చుట్టూ భారత మాత ఫ్లెక్సీలు, జాతీయ జెండాలు పెట్టుకుని మైక్ ప్రచారం చేశారు. మార్గం మధ్యలో అందరికీ చాక్లెట్లు పంచుతూ ముందుకు సాగారు.



ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ వేడుక జరుపుకొంటున్న ఉంగరాల వెంకట శేషగిరిరావు



గుడివాడలో జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు



పామర్రు బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి ఉచిత టికెట్‌ను మహిళలకు అందిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వమిది

● స్త్రీ శక్తి ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని అమలు చేసి కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండ్‌లో గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. మహిళలకు గుడివాడ-విజయవాడ పల్లెవెలుగు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఆయన ప్రారంభించారు. అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

పామర్రు: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అందుకోసం అన్ని రంగాల్లో స్త్రీలను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. శుక్రవారం పామర్రు బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ఊపి ప్రారంభించారు. బస్సులో మహిళలతో పాటు కొంతదూరం ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, కూటమి నేతలు ప్రయాణించారు. జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, ఏఎంసీ చైర్మన్ జన్ను శోభన్‌బాబు, గొట్టిపాటి లక్ష్మీదాసు, మంతెన రామంజనేయులు, వీరంకి వేంకటేశ్వరరావు, మోహనరావు, కోటి పాండు, చాట్ల పున్నమ్మ, లాజరస్, బావురుపల్లి పద్మజ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

గుడ్లవల్లేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారం సందర్భంగా వేమవరం కొండాలమ్మ అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 400 మందికి పైగా మహిళలు పాల్గొన్నారని ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. అన్నసమారాధన నిర్వహించారు.



కొండాలమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

గుడ్లవల్లేరులో..

రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మీ వ్రతాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొనానరు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వల్లభనేని సీతారామ్ పర్యవేక్షించారు.

గుడివాడలో..

గుడివాడ: గౌరీశంకరస్వామి దేవస్థానం, భీమేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాస పూజలు నిర్వహించారు. విజయదుర్గ దేవస్థానంలో మహాలక్ష్మీ అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

మొవ్వ మండలంలో..

కూచిపూడి: మండల పరిధిలోని గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. కూచిపూడి బాలాత్రిపుర సుందరీదేవి ఆలయం, చినముత్తేవి అన్నపూర్ణా సమేత సోమేశ్వరస్వామి, పెదపూడి, నిడుమోలు, మొవ్వ అయ్యంకి గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు, సామూహిక కుంకుమార్చన, లలితా పారాయణ కార్యక్రమాలు నిర్వహిం చారు.

డోకిపర్రులో..

గుడ్లవల్లేరు: డోకిపర్రు శ్రీ భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి వరలక్ష్మీ వ్రతములు కన్నుల పండుగగా నిర్వహించారు. సామూహిక వరలక్ష్మీ వ్రతము పూజా కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన సుధారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో లక్ష్మీయాగం, మహాశాంతి హోమం నిర్వహించారు. సుధారెడ్డి, నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, ప్రసన్న పాల్గొన్నారు.



వేంకటేశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న సుధారెడ్డి తదితరులు

శాంతించిన కృష్ణమ్మ

తోట్లవల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తోట్లవల్లూరు కృష్ణా నదీపాయల్లో శుక్ర వారం వరద ప్రవా హం తగ్గుము ఖం పట్టింది. గురువారం వేగంగా వరద పెరగ డంతో లంక గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన చెందారు. ఆరు లక్షల క్యూసెక్కుల వరదతో పలుచోట్ల పల్లపలు ఏరియాల్లో పసుపు, కంద, తదితర పంటలు నీట మునిగాయి. ఆ పంటలు ఇపుడు తేరుకుంటున్నాయని రైతులు తెలిపారు.



తోట్లవల్లూరు పాయలో తగ్గుముఖం పట్టిన వరద

శాస్త్రోక్తంగా రాట ప్రతిష్ఠ

గుడివాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పుల్లలపాడు వంతెనవద్ద కాశీ అన్నపూర్ణ సమేత బాలగణపతి స్వామి దేవస్థానంలో నిర్వహించే గణపతి నవరాత్రి మహోత్సవాల కోసం రాటాను శుక్రవారం శాస్త్రోకంగా ప్రతిష్ఠించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ కమిటీ సభ్యులు ముహూర్త సమయానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పూజలు చేశారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా అగ్నిమాపక సహాయ అధికారి జక్కంపూడి ఆంజనేయులుకు అన్‌సంగ్ హీరోస్ పురస్కారం

గుడివాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడివాడ అగ్నిమాపక శాఖ జిల్లా సహాయ అధికారి జక్కంపూడి ఆంజనేయులు అన్‌సంగ్ హీరోస్ పురస్కారాన్ని శుక్రవారం అందుకున్నారు. 2024లో విజయవాడలో వచ్చిన వరదల్లో అర్ధరాత్రి బస్సులో చిక్కుకున్న 22మంది ప్రయాణికులను ఆంజనేయులు నేతృత్వంలో బృందం సురక్షితంగా రక్షించింది. కండ్రిక, వాంబే కాలనీ, సింగ్‌నగర్ ప్రాంతాల్లో చిక్కుకున్న 12 మందిని రక్షించింది. అందుకు గాను అన్‌సంగ్ హీరోస్ పురస్కారాన్ని అందుకున్నారు.



అన్‌సంగ్ హీరోస్ పురస్కారాన్ని అందుకుంటున్న జక్కంపూడి ఆంజనేయులు

పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

గుడివాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): జానన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆఫ్ బరోడా మేనేజర్ జతిన్ సహకారంతో గుడ్‌మెన్‌పేటకు చెందిన 50 పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను టీడీపీ నాయకుడు కంచర్ల సుధాకర్ అందజేశారు. శుక్రవారం గుడ్‌మెన్‌పేటలోని చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాస్టర్ జడ జాన్ రాజ్ తన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని సుధాకర్ తెలిపారు.

పమిడిముక్కల హైస్కూల్‌కు రూ.లక్ష విరాళం

పమిడిముక్కల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పమిడిముక్కల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు ఎన్ఆర్ఐ గుత్తికొండ జైబాల రూ.లక్ష విరాళంగా ఇచ్చారు. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా పాఠశాలలో జరిగిన వేడుకకు జైబాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. తన తండ్రి గుత్తికొండ కృష్ణ జ్ఞాపకార్థం రూ.లక్ష చెక్కు హెచ్ఎం యలమంచిలి దుర్గాభవానికి అందజేశారు. విద్యార్థులకు భోజన పళ్లాల నిమిత్తం రూ. 30వేలు కిలారు వెంకటేశ్వరరావు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు సర్పంచ్ సునీత, ప్రధానోపాధ్యాయిని అందజేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొవ్వ ఎంఈవో-1గా భానుప్రకాష్

కూచిపూడి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మొవ్వ మండల విద్యాశాఖాధికారి-1గా అమ్ముల భానుప్రకాష్(పూర్తి అదనపు బాధ్యతలు) శుక్రవారం చేపట్టారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న భానుప్రకాష్ సర్దుబాటు చర్యల్లో భాగంగా ఎంఈవో-1గా ఎంఈవో-2 కె.శ్రీలక్ష్మీ వద్ద రిపోర్టు చేశారు.

విద్యార్థులకు బంగారు పతకాలు అందజేత

గుడ్లవల్లేరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఎ.ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గత ఏడాది పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, వారిని ఉత్తమంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పద్య, నాటక రచయిత, విశ్రాంత పోలీస్ నిఘా విభాగ శాఖాధికారి పి.వి.ఎన్.కృష్ణ పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కె.వి.కృష్ణారావు, డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ వి.ఎ.కుంజుమాన్, వైస్ ప్రిన్సిపాల్ సత్యబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలి

మోపిదేవి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న గ్రామసభలను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ అధికారులకు జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు సూచించారు. శుక్రవారం కోసూరువారిపాలెంలో సర్పంచ్ కోసూరు అనూష అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సనకా రాజేష్, పీఏసీఎస్ ఛైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.


జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

ఉచిత బస్సును వినియోగించుకుని
ఆర్థికంగా బలోపేతమవ్వండి

• స్త్రీ శక్తి ప్రారంభ కార్యక్రమంలో మహిళలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు

అవనిగడ్డ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తి పథకాన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వినియోగించుకుని, ఆర్థికంగా శక్తిమంతులు కావాలని మహిళలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. శుక్రవారం అవనిగడ్డ ఆర్టీసీ డిపోలో స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఉచిత ప్రయాణ బస్సులను జెండా ఊపి ప్రారంభించి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ టికెట్లు అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబు, మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, డిపో మేనేజర్ కె.హనుమంతరావు, ఏడీఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.


బంటుమిల్లిలో బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

బంటుమిల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బంటుమిల్లి బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ఆయన ప్రారంభించారు. పార్టీ మండల అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, ఏఎంసీ ఛైర్మన్ ఒడుగు తులసీరావు, పెడన జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, జల్లూరి కిరణ్ గుప్తా, ర్యాలీ సత్యనారాయణ పాల్గొన్నారు.


పెదకమ్మవారిపాలెం వద్ద బస్సును ఆపి డ్రైవర్, కండక్టర్‌ను సత్కరిస్తున్న మహిళలు

కూటమి ప్రభుత్వానికి మహిళల కృతజ్ఞతలు

నాగాయలంక, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి పెదకమ్మవారిపాలెం మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. గుల్లలమోద నుంచి నాగాయలంక వస్తున్న పల్లె వెలుగు బస్సును టీడీపీ నేత ఉప్పల బసవశంకరరావు ఆధ్వర్యంలో మహిళలు గ్రామం వద్ద ఆపారు. బస్సుకు హారతి ఇచ్చారు. డ్రైవరు, కండక్టరును సత్కరించారు.

పాత ఎడ్లంక గ్రామస్థులకు పరామర్శ

అవనిగడ్డ రూరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కృష్ణానది గర్భంలో ఉన్న పాత ఎడ్లంక గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించి, గ్రామస్థులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. గ్రామస్థులకు ఏ ఇబ్బందీ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పులిగడ్డ వద్ద వరద నీటి మట్టాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుతం వరద తగ్గినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా అవసరమైతే బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తామని తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. ఎస్సై శ్రీనివాస్ పీసీ ఛైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన నేత గుడివాక శివరావు, టీడీపీ నాయకుడు బచ్చు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పరిశీలన

భారీ వర్షాల కారణంగా అశ్వారావుపాలెంలో దెబ్బతిన్న కల్వర్టును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఆర్ అండ్ బీ డీఈతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు. సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, ఉప సర్పంచ్ యక్కంటి నాగరాజు, నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కోనేరు సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర


అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్


అర్తమూరు హైస్కూల్‌లో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్


మచిలీపట్నం జనసేన కార్యాలయంలో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ


పెడనలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

మచిలీపట్నం టౌన్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. కోనేరుసెంటర్‌లో మంత్రి కొల్లు రవీంద్ర జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్య సముపార్జనకు ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ముందుకెళదామని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. జనసేన మచిలీపట్నం కార్యాలయంలో డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ జాతీయ జెండా ఎగురవేశారు. కానూరులో తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు గోపు సత్యనారాయణ వేడుకల్లో పాల్గొన్నారు. లేడీయాంప్తిల్ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో ఎంసీపీఎల్ అధినేత కొల్లు శ్రీనివాసరావు, కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ సభ్యుడు లంకిశెట్టి బాలాజీ ప్రిన్సిపాల్ పి.లక్ష్మి పాల్గొన్నారు. 45వ డివిజన్‌లోని సచివాలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ జెండా ఎగురవేసి మొక్కలు నాటారు. పీవీ ఫణికుమార్ పాల్గొన్నారు.

పెడన నియోజకవర్గంలో..

పెడన/పెడన రూరల్/బంటుమిల్లి/గూడూరు: అర్తమూరు హైస్కూల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. బంటుమిల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సంగా మధుసూధనరావు, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సులోచనారాణి, దొడ్డపాలెంలోని నంద జగద్గురు పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన త్రినాథ్, కప్పలదొడ్డిలో సర్పంచ్ యక్కల మాధవి, ఆకులమన్నాడులో సర్పంచ్ ఎండీ రఫీ, మల్లవోలులో సర్పంచ్ బొర్రా సాంబయ్య, పోలవరంలో సర్పంచ్ నక్కిన నాగరాజులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. డీసీ ఛైర్మన్ పోతన స్వామి, జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, మాజీ సర్పంచ్ పోతన రామోజీ పాల్గొన్నారు. పెడన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి జాతీయ జెండా ఎగురవేశారు. పంచాయతీ కార్యదర్శులు పర్హతుల్లా, రఫీకుద్దీన్, జానకీలక్ష్మికి మండల ఉత్తమ ప్రశంసా పత్రాలను అందించారు. పెనుమల్లి హైస్కూల్‌లో జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్ జెండా ఆవిష్కరించారు. పెడనలో పురపాలక సంఘ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ కటకం నాగకుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనర్ ఎల్.చంద్రశేఖరరెడ్డి, కౌన్సిలర్లు, మునిసిపల్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. కొత్తపేటలోని కాంగ్రెస్ పార్టీ స్థూపం వద్ద సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యక్కల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు. 16వ వార్డులోని వైసీపీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఉప్పాల రాము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


కొడాలి మార్కెట్ యార్డులో..

అవనిగడ్డ నియోజకవర్గంలో..

అవనిగడ్డ/అవనిగడ్డ రూరల్/మోపిదేవి/నాగాయలంక/కోడూరు/చల్లపల్లి/ఘంటసాల: అవనిగడ్డ గాంధీక్షేత్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతిదేవి, ఎంఈవో అన్నపరెడ్డి పిచ్చియ్య పాల్గొన్నారు. వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, విక్కుర్తి వీరరాఘవయ్య చారిటబుల్ ట్రస్ట్ వద్ద పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్, అవనిగడ్డ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ యువకుమార్, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొరుముచ్చు ఉమా జాతీయ జెండాను ఎగురవేశారు. అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వనజ, జడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పులిగడ్డ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. మోపిదేవి రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వనజాక్షి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రావి దుర్గావాణి, మోపిదేవి, పెదప్రోలు హైస్కూళ్లలో జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద మహాత్మాగాంధీ, టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాలకు నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించారు. నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, రావి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మోపిదేవి బీసీ గురుకుల పాఠశాలలో సర్పంచ్ నందిగం మేరీ రాణి, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లికార్జునరావు, ప్రిన్సిపల్ వీర రవి జాతీయ జెండా ఆవిష్కరించారు. పెదకళ్లేపల్లి హైస్కూల్‌లో క్రీడా దుస్తులు, క్రీడా పరికరాల కొనుగోలుకు గ్రామానికి చెందిన స్నేహ సొసైటీ ప్రతినిధి గంధం వీరాంజనేయులు రూ.7,116 ఆర్థిక సాయాన్ని ఎంపీపీ రావి దుర్గావాణి, సర్పంచ్ అరజా సంధ్యారాణి సమక్షంలో హెచ్‌ఎం ఉమాదేవికి అందించారు. నాగాయలంక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కె.రాజేష్, కూటమి పార్టీల ఆధ్వర్యంలో డీసీ ఛైర్మన్ బండ్రెడ్డి నాగమల్లిర్జునరావు, మెండు లక్ష్మణరావు, తలశిల స్వర్ణలత, బండ్రెడ్డి హరి తదితరులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. చల్లపల్లి మండలంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ డి.వనజాక్షి, ఏవో కె.మురళీకృష్ణ, ఎంఈవో పి.వెంకటేశ్వరరావు, ఎస్సై పీఎస్వీ సుబ్రహ్మణ్యం, జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ మేకా బంగారుబాబు జాతీయజెండాలను ఎగురవేశారు. మండల పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీడీవో ఎ.వి.రమణ పాల్గొన్నారు. విజయా అకాడమీలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ ఈశ్వరరావు పాల్గొన్నారు. చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. పారిశుధ్య కార్మికులకు ఆస్పత్రి డైరెక్టర్ వరదా హరిగోపాల్ చీరలను వితరణగా పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కోడూరు మండలంలో నిర్వహించిన వేడుకల్లో కూటమి నాయకులు బండే శ్రీనివాసరావు, మర్రే గంగయ్య, తోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, రేపల్లె పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు. ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విజయప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ వేమూరి రజనికుమారి, పోలీస్ స్టేషన్ వద్ద హెడ్ కానిస్టేబుల్ శివనాగేశ్వరరావు జాతీయ జెండాలు ఎగురవేశారు. కొడాలిలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఛైర్మన్ తోట కనకదుర్గ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వైస్ ఛైర్మన్ అత్తులూరి గోపిచంద్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, డైరెక్టర్లు నాగిని, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


నాగాయలంకలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కూటమి నేతలు


కోడూరు అంగన్వాడీ కేంద్రం వద్ద చిన్నారులు


మోపిదేవిలో వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు


చల్లపల్లి మండల కార్యాలయంలో వేడుకల్లో ఎంపీపీ కోట విజయరాధిక

పీఏసీఎస్ ఛైర్మన్ల బాధ్యతల స్వీకరణ

• శ్రీకాకుళం పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిరుమలశెట్టి రాంబాబు

ఘంటసాల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం పీఏసీఎస్ ఛైర్మన్‌గా తిరుమలశెట్టి రాంబాబు, సభ్యులుగా డొక్కు భీమరాజు, గోపు రాఘవరాజులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. త్రీమెన్ కమిటీ సభ్యులను ఘంటసాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ తోట కనకదుర్గ సత్కరించి అభినందనలు తెలిపారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ అత్తులూరి గోపిచంద్, డీసీ వైస్ ఛైర్మన్ సుగ్గన రాంబాబు, సర్పంచ్‌లు ముప్పనేని రవిప్రసాద్, రాచూరి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

మంగళాపురం సొసైటీ ఛైర్మన్‌గా పరుచూరి వెంకటేశ్వరరావు

చల్లపల్లి: మంగళాపురం సొసైటీ ఛైర్మన్‌గా పరుచూరి వెంకటేశ్వరరావు, సభ్యులుగా గొరిపర్తి వెంకటేశ్వరరావు, నిడమానూరి జగన్మోహనరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సీఈవో చంద్ర రవికుమార్, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, కిలారు పూర్ణచంద్రరావు, మాలెంపాటి వేణుగోపాల్, ముక్కు వెంకటేశ్వరరావులు కమిటీని అభినందించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీకాకుళం, మంగళాపురం పీఏసీఎస్ త్రిసభ్య కమిటీలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

ఘంటసాల/నాగాయలంక/మోపిదేవి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమీషనర్, ఈవో డి.శ్రీరామవరప్రసాదరావు ఆధ్వర్యంలో వేదపండితులు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాగాయలంక మండలం గణపేశ్వరంలో దుర్గా గణపేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకుడు పోతుకూచి సత్యనారాయణ శాస్త్రి బ్రహ్మత్వంలో సామూహిక వరలక్ష్మీ పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మోపిదేవి మండలం బొబ్బర్లంక అంకమ్మ తల్లి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. 200 మందికిపైగా ముత్తైదువులు పాల్గొన్నారు.


శ్రీకాకుళేశ్వరస్వామి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేస్తున్న మహిళలు

ప్రత్యేక అలంకరణలో కనకదుర్గమ్మ


కోడూరు: శ్రావణ శుక్రవారం సందర్భంగా కోడూరులో కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

స్వచ్ఛ సేవకుడు ప్రాతూరి శాస్త్రికి ప్రశంస

చల్లపల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సేవకుడు ప్రాతూరి ఉదయ శంకరశాస్త్రి మచిలీపట్నంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ నుంచి ఉత్తమ సేవకుడిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం చల్లపల్లి వచ్చారు. స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా ఆయన సేవలందిస్తున్నారు. తనకు ప్రతినెలా వచ్చే పింఛన్‌లో కొంతమొత్తాన్ని ట్రస్ట్ కార్యకలాపాలకు వితరణగా అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు.

చినతుమ్మిడి సర్పంచ్ కన్నుమూత

బంటుమిల్లి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు చినతుమ్మిడి సర్పంచ్ ఓరుగంటి యఘ్నేశ్వర వెంకటాచలం(51) మృతి చెందారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందారు. చినతుమ్మిడి సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, ఆత్మా కమిటీ ఛైర్మన్‌గా, నీటి సంఘం ప్రెసిడెంట్‌గా పలు పదవులు నిర్వహించారు. శనివారం భౌతికకాయాన్ని చిన తుమ్మిడికి తీసుకొస్తారని కుటుంబసభ్యులు తెలిపారు.


ఓరుగంటి యఘ్నేశ్వర వెంకటాచలం (ఫైల్)

గొల్లమంద-జింకపాలెం రహదారికి తాత్కాలిక మరమ్మతులు

నాగాయలంక, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద నీరు ఉధృతంగా రావటంతో బలహీనంగా ఉన్నచోట కరకట్టను, కోతకు గురైన ఏటికట్టలను పటిష్ఠపరుస్తున్నారు. ఎదురుమొండి దీవుల్లోని గొల్లమంద - జింకపాలెం జడ్పీ రహదారి గతేడాది వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. ఈ రహదారికి అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయి. గొల్లమంద - జింకపాలెం ప్రాంతంలో రోడ్డును మట్టితో తొక్కించి రేవు అంచున బాదులు పాతి, తడికలతో పటిష్ఠపరుస్తున్నారు.

పంట పొలాలు పరిశీలన

అవనిగడ్డ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు అవనిగడ్డ, కోడూరు మండలాల్లో నీటమునిగిన పంట పొలాలను విక్కుర్తి వీరరాఘవయ్య ట్రస్ట్ ఛైర్మన్, పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ పరిశీలించారు. శుక్రవారం రామకోటిపురం, రామచంద్రపురం, అశ్వారావుపాలెం గ్రామాలతోపాటు కోడూరు పరిధిలోని జయపురంలో పొలాలను ఆయన పరిశీలించారు. భూపతి శ్రీనివాసరావు, బొప్పన మురళి పాల్గొన్నారు.